RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 9 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఏప్రిల్, 23, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



### జైపూర్ అంబర్ ఫోర్ట్‌ను సందర్శించిన

## జేడీ వాన్స్ ఫ్యామిలీ

ఢిల్లీ,: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. తొలిరోజు ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. సాయంత్రం ప్రధాని మోదీతో జేడీవాన్స్ దంపతులు భేటీ అయ్యారు. ఇక రెండోరోజైన ఇవాళ జేడీ వాన్స్ తన భార్య ఉషా వాన్స్,ముగ్గురు పిల్లలతో కలిసి జైపూర్ సందర్శనకు వెళ్లారు. అక్కడ అంబర్ ఫోర్ట్ ను సందర్శించారు.
ఆ కోట విశేషాలను అధికారులనుఅడిగి తెలుసుకున్నారు. ఈనెల 24వ తేదీ వరకూ జేడీ వాన్స్,ఉషా వాన్స్ దంపతులు భారత్‌లో పర్యటించనున్నా రు. ఇందులో భాగంగా నిన్న ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో జేడీ వాన్స్ భేటీ అయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై విస్తృత చర్చలు జరిపారు. చర్చల అనంతరం ప్రధాని మోదీ వాన్స్ దంపతులకు విందు ఇచ్చారు. కాగా వాన్స్ దంపతుల ముగ్గురు పిల్లలు భారతీయ సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. ఇక ఈ పర్యటనలో ఉపాధ్యక్షుడి ఫ్యామిలీ ఆగ్రాను కూడా సందర్శించనుంది.



### తెలంగాణ ఇంటర్ ఫలితాలు

# విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

హైదరాబాద్,ఏప్రిల్,22,తెలంగాణ పత్రిక: తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యా యి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు.





### న్యాయవ్యవస్థపై ప్రతీరోజు

## దాడి జరుగుతోంది

### సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 22: భారత రాష్ట్రపతి,గవర్నర్లు వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలంటూ భారత అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పునిచ్చినసంగతి తెలిసిందే. సుప్రీం కోర్టు తీసుకున్న ఈ నిర్ణయంపై బీజేపీ పార్టీనుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బీజేపీఎంపీ నిశికాంత్ ధూబే సుప్రీం కోర్టు నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో సుప్రీం కోర్టు జస్టిస్ సూర్య కాంత్ స్పందించారు.
తామేమీ బాధప డటం లేదు ప్రతీ రోజు న్యాయ వ్యవస్థపై దాడి జరుగుతూనే ఉంది,అనిఅన్నారు. కాగా ఓ కేసు విషయంలో కాబోయే చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్, శాసన,కార్యనిర్వహక వ్యవస్థల్లో జోక్యం చేసుకుంటున్నామని మేము ఆరోపణలు ఎదుర్కొంటున్నాము,అని అన్నారు. తాజాగా ఢిల్లీలో జరిగిన ఓఈవెంట్‌లో జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడు తూ,ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే రాజ్యాంగానికి మాస్టర్లు. వాళ్లకంటే పై స్థాయి వారు ఎవరూ లేరు. అని అన్నారు. ఆర్టికల్ 142 విషయం లోనూ భారత అత్యున్నత న్యాయ స్థానంపై మండిపడ్డారు.



### రాహుల్ లేఖపై స్పందించిన

## సీఎం రేవంత్..

హైదరాబాద్,ఏప్రిల్,22,తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలంటూ సోమవారం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రోహిత్ వేముల,పాయల్ తాడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్ధాంతరంగా తమ జీవితాలను ముగించా రనిఆ లేఖలో పేర్కొన్నారు. అలాంటి ఆత్మహత్యలను ఆపాల్సిన అవసరం ఎంత గానో ఉందని..తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు కొత్త చట్టం తీసుకురా వాలని సీఎం రేవంత్‌ను రాహుల్ గాంధీ లేఖలో కోరారు.



### అధికారం కోసం తహతహలాడుతున్న

## కేసీఆర్ కుటుంబం

### మంత్రి జూపల్లి కృష్ణారావు


హైదరాబాద్,ఏప్రిల్,22,తెలంగాణ పత్రిక: పది సంవత్స రాలు అధికారాన్ని అనుభవించి.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం అధికారం కోసం తహతహలాడుతోం దని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. భూభారతి కార్యక్రమాలలో భాగం గా మంగళవారం భూత్పూర్ మున్సి పల్ కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మంత్రి జూపల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. రుణమాఫీ అప్పుడు ఇప్పుడు అంటూ కాలయా పన చేయలేదా..!? రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చలేదా..!? ధరణిని తెచ్చి వాళ్లు మాత్రం లబ్దిపొంది.. ప్రజలను ఇబ్బందులకు గురి చేయలేదా అని జూపల్లి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కూడా పూర్తి కాలేదు.. అయినా 6 గ్యారంటీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు భరోసా, రుణమాఫీ చేసాం అన్నా రు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తు న్నాం.. ఇన్ని చేస్తున్నా కేసీఆర్.. ఆయ న కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తుందని మంత్రి జూపల్లి ఆరోపించారు. మళ్లీ ఎప్పుడు అధికారం దొరుకుతుందా అని తహతహలాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. జరుగుతున్న పరిణామా లను గురించి ప్రజలలో చర్చలు జర గాలన్నారు.



## పార్లమెంటే అత్యున్నతమైంది

### ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటే అత్యున్నతమైందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన బిల్లులను ఉద్దేశిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి అయినా, గవర్నర్లు అయినా.. బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీం కోర్టు పేర్కొన్నది. ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తప్పుపట్టారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదన్నారు. అయితే ఇవాళ మళ్లీ అదే అంశంపై ఆయన రియాక్ట్ అయ్యారు. శాసన వ్యవస్థే అత్యున్నతమైందని, రాజ్యాంగం ఎలా ఉండాలన్న దాన్ని నిర్ణయించేది ఎన్నికైన ప్రజాప్రతినిధులే అని, అంతకు మించిన అధికారం ఎవరికీ లేదని జగదీప్ ధన్‌కర్ తెలిపారు.



### ఈ తప్పులు చేస్తే

## సహించేది లేదు

### 8 సూత్రాలతో ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ : అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాలతో సంబంధం లేకుండా ఇతర రూపాలలో అమెరికాను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే తమ మధ్య సంబంధాలు దెబ్బతినగలవని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా హెచ్చరికలు జారీచేశారు. ఇందుకు సంబంధించి ఎనిమిది సూత్రాల జాబితాను ఆయన ప్రకటించారు. చైనాను మినహాయించి మిగిలిన దేశాలకు ప్రతీకార సుంకాల అమలుపై 90 రోజులపా టు అమెరికా ఉపశమనం కలిగించిన నేపథ్యంలో ట్రంప్ నుంచి తాజా హెచ్చరికలు వెలువడ్డాయి.



### మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి

# వస్తాం

- అప్పుడు తప్ప చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్,22,తెలంగాణ పత్రిక: కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు





**హుజూర్‌నగర్ ఏప్రిల్22 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ 2024-2025 ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్. ఇందు 968, తోట సంజన 926, బైపీసీ విభాగంలో యమున 922, హెచ్ఈసీ విభాగంలో శివసంతు 904, సీఈసీ విభాగంలో కే. నర్సింహ 744,ఓఏ విభాగంలో వెంకటేష్ 979, ఈటీ విభాగంలో సైదులు 912, ఏఈటీ విభాగంలో కార్తీక్ 762, రాకేష్ 752 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డీ. వనజ 461, ఆలీయా 453, బైపీసీ విభాగంలో లలితకుమార్ 306, హెచ్ఈసీ ఎస్కే. ఆర్ఫియా 467, ఓఏలో రిజ్వానా 474, ఈటీలో శివకుమార్ 412, ఏఈటీలో గోపి 401 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం పట్ల కళాశాల అధ్యపకులు అభినందనలు తెలిపారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు

# రైతులకు అండగా నిలవాలి

**- కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలి-**

**- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి- రైతులను మిల్లర్స్ ఇబ్బందులు పెడితే సహించం : జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 22వలి గొండ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ను మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించు కోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ తక్షణం తరలించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.అకాల వర్షాలు ఉన్నందున రైతులకు ఇబ్బందులు కలగకూడదని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని



అధికారులకు సూచించారు.కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మామిడాలపల్లిలో ధర్మసత్రంగా

# మారిన పాత గ్రామపంచాయతీ..

**అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేటు వ్యక్తుల ఇష్టారాజ్యం..**






తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,ఏప్రిల్ 22. వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో అధికారుల పర్యవేక్షణ లోపంతో, గ్రామ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాత గ్రామపంచాయతీ, డెకరేషన్ వస్తువుల నిలయంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం గ్రామ గ్రామాన గ్రామ పరిపాలన సౌలభ్యానికి, గ్రామాల అభివృద్ధిలో భాగంగా నూతన భవనాలు చేపట్టగా, మామిడాలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించగా, పాత గ్రామపంచాయతీ ఆవరణలో ప్రైవేటు వ్యక్తులు తమ ఇష్టారాజ్యంగా వాడుకుంటూ, ఏకంగా పాత గ్రామపంచాయతీలోనే టెంట్ హౌస్ సంబంధించిన సామాన్లు, మహారాజ కుర్చీలు దర్శనం ఇవ్వగా, వెనుక భాగంలో డెకరేషన్ సంబంధించిన ఐరన్ ఫ్రేమ్ లు, అవేకాక మద్యం సేవించిన ఖాళీ సీసాలు కుప్పలుగా పడి ఉన్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని,పాత గ్రామపంచాయతీ ఆవరణలో ప్రైవేటు వ్యక్తులు వాహనాలను నిలపడం, సామాన్లు ఉంచడం జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని, ప్రైవేట్ వ్యక్తుల సామాన్లు తొలగించి, పాత గ్రామపంచాయతీ భవనాన్ని పునరుద్ధరణ చేసి, గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, విద్యావంతులకు ఉపయోగపడే లైబ్రరి భవనాన్ని నిర్మించాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

### పండించిన ధాన్యాన్ని

# ప్రభుత్వ కేంద్రాలలోని విక్రయించాలి

**దళారీలను నమ్మి రైతులు మోసపోవద్దు:జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

వెల్దుర్తి, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక):రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని దళారీలను నమ్మి మోసపోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కలానుశెట్టిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరంఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రం ద్వారా క్లీన్ చేసుకొని తూకం వేయించుకోవాలన్నారు లేనిపక్షంలో రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు తాసిల్దార్ కృష్ణ ,ఆర్ఐ నర్సింగ్ యాదవ్, ఏపిఎం శంకరయ్య, సీసీ యాదగిరి, నిర్వాహకులు పాల్గొన్నారు.





# పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు**



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 22 ( తెలంగాణ పత్రిక) పవిత్రమైన దేవాలయంలో సేవాబావంతో పనిచేస్తు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ సభ్యులు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానానికి (పెద్దమ్మగుడి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించగా మంగళవారం ఉదయం నూతన పాలక మండలి సభ్యులుగా భూక్యా గిరిప్రసాద్, కోరం స్వర్ణలత, బాలినేని నాగేశ్వరరావు, పెండ్లి రామయ్య, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చీకటి కార్తీక్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, అడుసుమిల్లి సాయిబాబా ధర్మకర్తలుగా, ఎక్ఆఫిషియో సభ్యులుగా మార్తి రవికుమార శర్మ (అర్చకులు) మొత్తం 13 మందితో దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాచలం డివిజన్ పరిశీలకులు ఈ. వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు చీకటి కార్తీక్ చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు ను పేరును ప్రతిపాదించగా మిగిలిన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడంతో బాలినేని నాగేశ్వరరావు ను చైర్మన్ గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్బంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతు ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ ఆలయంలో సేవ చేసే అదృష్టం లభించడం తమ అదృష్టమని, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏ లోటూ లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రాయన్ పల్లి లో కనుల విందుగా రాములవారి కళ్యాణం

తెలంగాణ పత్రిక :నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ప్రతి ఏటా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం కార్యక్రమాన్ని వీరాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వందల సంవత్సరాల చరిత్ర గల ఆలయం పాత ఆలయాన్ని తొలగించి కొత్త ఆలయాన్ని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ సందడి సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో 2022 నిర్మించారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి ఏడాది కి ఒకసారి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని కమిటీ ఆధ్వర్యంలో జరుపుతారు. భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారు. అదే క్రమంలో మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి అంగరంగ వైభవంగా కనుల విందుగా కళ్యాణం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు కోసం గంగిడి కమలమ్మ, పుల్లారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### నిజామాబాద్ జిల్లాకు

# పూర్వ వైభవం తీసుకువస్తాం

**- రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-22 కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రవేత్తలు,ఆదర్శ రైతులు,అనుభవజ్ఞులైన నిపుణులతో మూడు రోజుల పాటు రైతు మహోత్సవ కార్యక్రమం చేపట్టిందని,రైతే దేవుడు అని నమ్మి రైతు క్షేమంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం మాది అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతుల పట్ల ప్రవర్తించిన తీరు ఇంకా గుర్తుంది అని, బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు వరి కుప్పల మీద వేచి చూసిన తరుణాలు ఎన్నో జరిగినాయి అని, రైతుల మీద లాటి చార్జీలు,బేడీలు వేసిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టి అని అన్నారు. కేంద్రంలో మోదీ రైతు వ్యతిరేక చట్టాలకు ఓటు వేసిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీది, కానీ సన్నబియ్యం ప్రతి పేదవాడు తినాలన్నది కాంగ్రెస్ లక్ష్యం అని, ప్రతి ఒక్కరికీ నెలకి ఆరు కిలో సన్నబియ్యం ఇస్తున్నామని ఆయన అన్నారు. వరి పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల అదనంగా బోనస్ ఇవ్వడం ద్వారా 25 నుండి 40 లక్షలకు సాగి పెరిగింది అని, ఇతర ఏ రాష్ట్రంలో పండని విధంగా వరి పంట మన దగ్గర పండింది అని, 2 లక్షల మెట్రిక్ టన్నుల దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరి దిగుబడి వచ్చిందని దీనికి కారణం ప్రభుత్వ ప్రోత్సాహకం అని ఆయన అన్నారు. నిజాం సాగర్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ల పూడిక తీస్తామని అన్నారు. జిల్లాకు నీరు రావాలని ప్యాకేజీ 21, 22,23 తీసుకువచ్చిన ఘనత సుదర్శన్ రెడ్డిది అని, ఆ ప్రాజెక్ట్ పూర్తి చేస్తే సుదర్శన్ రెడ్డి కి పేరు వస్తుందని దానిని ఆపింది బి ఆర్ ఎస్ నాయకులని అన్నారు, నిజామాబాద్ జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తాం అన్నారు. ఇంకా లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం అని,నిజామాబాద్ జిల్లా అంటే వ్యవసాయ జిల్లా అనే విధంగా ప్రయత్నం చేస్తూ గుత్ప ,అల్లిసాగర్ మరమ్మతులు చేస్తామణి అన్నారు.వ్యవసాయం తెలిసిన వాళ్ళుగా నేను సుదర్శన్ రెడ్డి మంత్రి ని, ప్రభుత్వాన్ని విన్నవించినా మేరకు జిల్లాకు వ్యవసాయ కళాశాల,ఇంజనీరింగ్ కళాశాల కల సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నామని, జిల్లాలో ఎంతో మంది క్రీడాకారులు తయారవుతున్న సందర్భంలో ఇక్కడ మినీ స్టేడియం సింథటిక్ ట్రాక్ వస్తుంది అని,ఇండోర్ గేమ్స్ ఆడుకోవడానికి ఇండోర్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామన్నారు.పారిశ్రామిక విషయంలో ముందుకు వెళ్ళడానికి నందిపేట సేజ్ ను ముందుకు తీసుకువెళ్తాం అని,




షుగర్ ఫ్యాక్టరీ స్థాపనకు సుదర్శన్ రెడ్డి కృషి చేస్తున్నారు అని, సుదర్శన్ రెడ్డి ప్రజల సేవ తో ముందు వెళ్తున్నారు అని అన్నారు. బి ఆర్ ఎస్ గుడ్డు మీద వెంట్రుకలు లెక్కపెడుతుంది అని, గడిచిన బి ఆర్ ఎస్ హయంలో ఫ్యాక్టరీ తేలేదు అని,అదనంగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదుఅని కానీ మొసలి కన్నీరు కారుస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో నిజామాబాద్ కు ఏం చేశారో ప్రశాంత్ రెడ్డి చెప్పగలాడ అని ప్రశ్నించారు.జిల్లాలో బి ఆర్ ఎస్ పని అయిపోయింది.దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు గురించి తెలుసుకుంటున్నారు అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు,500 బోనస్,సన్నబియ్యం పంపిణీ వంటి పనుల ద్వారా తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా మారింది అని,కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని,42 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని,రాహుల్ గాంధీ ప్రతి సందర్భాలో తెలంగాణ గురించే మాట్లాడుతు న్నారు. అని అన్నారు .నిజామాబాద్ జిల్లా అభివృద్ధి మా బాధ్యత అని, తెలంగాణలో ప్రజల చేత మెప్పు పొంది మళ్ళీ 90 సీట్లతో అధికారంలోకి వస్తాం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందం, నూడ చైర్మన్ నగర అధ్యక్షులు కేశ వేణు,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,పిసిసి మాజీ కార్యదర్శులు రామ్ భూపాల్,రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,లవంగ ప్రమోద్,అబ్దుల్ ఏజజ్,మధు సుధాన్,సిరికొండ గంగారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణతలో విద్యార్థినులదే పై చేయి

**సత్తా చాటిన సర్కారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు**

కొడిమ్యాల ఏప్రిల్ 22.తెలంగాణ పత్రిక. .కోడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటినారు.జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 88 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 69 మంది పాసైనారు.తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 76 మంది పరీక్షలు రాయగా 70 మంది పాసైనారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు ఒక ప్రకటనలో తెలిపారు కళాశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్న పెద్ది అశ్విత 440 మార్కులకు గాను 403 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరంలో కళాశాల టాపర్ గా నిలిచింది.రెండవ సంవత్సరములో ఎంపీసీ చదువుతున్న రెక్కల లీనాశ్రీ 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించి కళాశాల ద్వితీయ సంవత్సరం టాపర్ గా నిలిచింది.ఈ



సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా శాలువాలతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారం

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

తెలంగాణ పత్రిక ఏప్రిల్22)భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల కేంద్రమైన రేగోడు లోని రైతు వేదిక వద్ద మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 2025, అవగాహన సదస్సు మెదక్ ఆర్డిఓ రమాదేవితో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సందేశం, సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటల ద్వారా రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవచ్చిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు, గతంలో భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరికి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు సమయం కేటాయించడం జరుగుతుందని ఆ సమయాలలో దరఖాస్తు రైతు యొక్క క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగు న్యాయం చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం, సేవలు, అందించడం జరుగుతుందని, హక్కుల రిజిస్టర్ నిర్వహణ ప్రకారం, రైతు యొక్క ఆధార్ లింకు ద్వారా భూధార్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని, రైతు యొక్క భూమి సర్వే చేసి మ్యాపులు ఫిక్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించడం



జరుగుతుందని తెలిపారు. తద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి భూ సమస్యలు రాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు అనంతరం రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ దత్త రెడ్డి,ఏఓ జావిద్ ఎంపీడీవో సీతారావమ్మ, డాక్టర్ వికాస్ ,ఆర్ఐ ఫెరోజ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ జెడ్పిటిసిలు యాదగిరి, రాజేందర్ పాటిల్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గొల్ల నర్సింలు, గాండ్ల నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మణ్, భద్ర రెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, డీలర్లు మాణిక్యం సంతోష్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రినే..కాలయముడయ్యాడు

**-కొడుకుపై రోకలిబండతో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చిన తండ్రి**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,22 (తెలంగాణ పత్రిక): కన్న తండ్రినే..కాలయముడై..సొంత కొడుకుపై రోకలి బండతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రేపాకపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాసం ఓదేలు (38) అనునతన్ని తండ్రి మొండయ్య తన సొంత కొడుకు అని చూడకుండా రోకలి బండతో తల మీద బాది హత్య చేశాడన్నారు. గత రెండు రోజుల క్రితం వేరే వారి పంచాయతీ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. అయితే ఓదెలు సోమవారం తన పెళ్లి రోజు కావడంతో సాయంత్రం తండ్రి కోసం మద్యం తీసుకొని వెళ్లాడు. అంతేకాకుండా ఆ పంచాయతీ వద్ద జరిగిన గొడవకు గాను తండ్రి కాళ్లపై పడి క్షమాపణ కూడా కోరాడు. అయినప్పటికీ కనికరం చూపని తండ్రి



మొండయ్య మంగళవారం తెల్లవారుజామున గ్రామస్తులందరూ పనులకు వెళ్లిన సమయంలో నిద్రిస్తున్న ఓదేలు తలపై రోకలి బండతో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి. ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి. రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్‌కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఒజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేదు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. %-% ఇదీ ట్రంప్ విధానం. ట్రంప్ ఎత్తుగడల లక్ష్యం ఏమిటి? ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. అయితే ఈ లక్ష్యాలు ఏమేరకు నెరవేరతాయి? 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు. 'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ్'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు. తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు ప్రపంచయుద్ధాలకు దారి తీసిన విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది.

## భూ భారతి చట్టం 2025 రైతులకు వరం ఎమ్మెల్యే జీఎస్సార్...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,22 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి నియోజక వర్గం చిట్యాల మండలంలోని రైతువేదికలో జరిగిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం 2025 రైతుల పాలిట నేస్తం అని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (కాంగ్రెస్) భూ భారతి చట్టంను తీసుకొచ్చిందని అన్నారు. రైతులు పైసా ఖర్చు లేకుండా తమ భూముల సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని రెవెన్యూ అధికారులు గ్రామాల్లోకి వచ్చి తమ తమ సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను దగా చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కళ్లలో ఆనందం చూడాలనే ఉద్దేశ్యంతోనే రైతులకు రుణ మాఫీ చేసిందని, రైతులు పండించిన వరి ధాన్యము పంటలకు మద్దతు ధర ఇస్తూ, బోనస్ 500 రూ. ఇస్తున్నాము అన్నారు. భూ భారతి చట్టంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని




సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు 26 మందికి 8,88,000/ రూ. విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ప్రపంచ నేల దినోత్సవము ఫ్లెక్సీని కలెక్టర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జాయింట్ కలెక్టర్ గారు,ఆర్డీఓ చిట్యాల ఎమ్మార్వో మరియు మండలం రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీణవంకలో చిరుతల రామాయణం కళాప్రదర్శనకై కళాకారుల సమావేశం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 22: వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకై కళాకారులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వీణవంక గ్రామంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కొరకు 25 మంది కళాకారులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి సమావేశమై, నాటక ప్రదర్శనకు కోసం పాత్రలు, సన్నివేశాలకి, గురువుల ఆధ్వర్యంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన చేయాలని, భక్తిశ్రద్ధలతో నెల రోజులు నేర్చుకున్న తర్వాత, జూన్ చివరి మాసంలో చిరుతల రామాయణం నాటిక ప్రదర్శన చేయాలని, కళాకారులు చర్చించుకున్నారు. ఈ సమావేశంలో రాయిశెట్టి శ్రీనివాస్, కొమురయ్య, దుర్గయ్య, తాళ్లపల్లి మహేందర్,బత్తిని నరేష్ గౌడ్,ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం,గణేష్, కుమార్, రాజు, బొమ్మ శంకర్, తిరుపతి,దామోదర్, మహేందర్, దామోదర్, తిరుపతి, రాజు, తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై ముస్లింలు చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన,వక్ఫ్ బోర్డు, సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపడుతున్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం,ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న,కొత్వాలమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమాజ హక్కులను హరించే విధంగా ఉన్నదన్నారు. ఈ బిల్లు ఆస్తుల పరిరక్షణను నిర్వాహనను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది అన్నారు. సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని దానికై ముస్లింలు చేపట్టే ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కమిటీ పాల్వంచ కమిటీ నాయకులు ఎస్ ఏ ,రహ్మాన్,ఎస్ కే కాజామీయా, సయ్యద్ రషీద్, ఎండి ముర్తాజా, ఎండి మన్సూర్ అలీ, ఎస్కే గౌస్ పాషా, ఎండి గౌనుద్దీన్, మాజీ జెడ్పిటిసి బరపటి వాసుదేవరావు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాద విషయమై ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి



వెల్దుర్తి, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక): భూ వివాదంతో అర్ధ రాత్రి సమయంలో ఇంటిపై దాడి చేసి ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన కనికే జయరాములు కనికే రవి సోమవారం నాడు వ్యవసాయ పొలం వద్ద వరి ధాన్యం కోత విషయమై తగాదా పెట్టుకోవడం జరిగిందని కనిక జయరాములు ఇంటిపై అర్ధరాత్రి సమయంలో కనిక రవి దాడి చేసి జయరాములు పై కత్తితో దాడి చేయడంతో రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతున్న వెంటనే స్థానికులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ విషయమై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## రాంపూర్ లో ముందస్తు బడిబాట..

### -విద్యార్థులతో ర్యాలీ



నంగునూరు, ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మల్లేశం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ బడిలోని విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులచే మగ్దుంపూర్ పాఠశాలను సందర్శింపజేసారు. మగ్దుంపూర్ పాఠశాల విద్యార్థులు చప్పట్లు కొడుతూ నూతన విద్యార్థులను తమ పాఠశాలలోకి ఆహ్వానించారు. మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసులను, కంప్యూటర్ ల్యాబ్ ను, ప్రయోగశాలను, గ్రంథాలయ పుస్తకాలను, క్రీడల గదిని చూపించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బైరు సత్తయ్య, కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజు, తడకంటి రాజు విద్యార్థులకు డిజిటల్ క్లాసులను పరిచయం చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి







కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 22) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని రాములపల్లి(కన్నూర్) గ్రామానికి చెందిన వంటకాల రాంరెడ్డి 52 సంవత్సరాలు ఆనారోగ్య పరిస్థితి రీత్యా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చికిత్స నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెం 03%ఖదీ%1124 గల ఉప్పల్ బస్టాండు దగ్గర డ్రైవర్ రాంగ్ రూట్లో వచ్చి ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు . సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేసి ఒక మనిషి మరణానికి కారణమైన డ్రైవర్ కి తగిన శిక్షపడేలా చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు పరకాల – హుజూరాబాద్ రహదారిపై ధర్నా నిర్వహించారు.

## ఈ దేశ విముక్తికి మార్క్సిజం లేనినిజం సరైన మార్గం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక) ఈదేశవిముక్తికిమార్క్సిజం,లేనినిజమే సరైన మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. లెనిన్ 155వ జయంతి, సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ అలీముద్దీన్ జెండా ఆవిష్కరణ చేయగా గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ దేశ విముక్తి కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం లేని నిజమే మార్గమని ఆయన అన్నారు 1969 లో సిపిఐ సిపిఎం రివిజనిస్టు పందాను వ్యతిరేకిస్తూ సిపిఐ ఎంఎల్ ఆవిర్భవించిందని ఆ వెలుగులో అనేక పోరాటాలు నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందని పదివేల మంది అమరత్వం పొందారని ఆయన అన్నారు. ఆ వెలుగులోనే నేటికీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోరాడుతుందని వారన్నారు. నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కకాషాయికరణ పేరుతో కుల భావజాలాన్ని రెచ్చగొడుతుందని పచ్చగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి ప్రశ్నించే గొంతుకలను ,ఆదివాసులపై దాడులను కొనసాగిస్తుందని వారు అన్నారు. మరోపక్క భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మనుధర్మ శాస్త్రాన్ని తెరమీదకి తీసుకొస్తున్నది వారన్నారు. దేశంలో అత్యధిక సంపాదన కొంతమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది అట్టి సంపాదన పేద ప్రజలకు పంచడమే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పోరాడుతుందని పీడిత వ్యవస్థను నిర్మూలించడమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. 78 స్వతంత్ర భారతంలో ఇంకా పేదలు ఎందుకు పెరుగుతున్నారు అర్థం చేసుకోవాలని వారన్నారు. ఇందుకు విప్లవశక్తులు ఐక్యమై పోరాడాల్సిన అవసరం ఉంది ఈ దేశ విముక్తి జరగాలంటే మార్క్సిజం లేని నిజమే సరైన మార్గమని వారన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకురాలు వెంకటమ్మ, ఐఎఫ్టియు జిల్లా సహా కార్యదర్శి ఎన్ సంజీవ్ కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు, పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు జై మంజుల, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మారుతి రావు,సురేష్,సమ్మయ్య, పి వై ఎల్ నాయకులు నరేష్ ,పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే...

### ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి...

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22: హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని ,రాజు ఓడించబడ్డప్పటికి,ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని , భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని



పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక , మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరంఉందన్నారు., హిందూ ధర్మం ,సంస్కృతి,సంప్రదాయాలను అందించకుండా,ఆస్తులను సంపాదించటంలో, వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి ఎ.డి.నిరంజనాచారి , ఎలగందుల సత్యనారాయణ లతో పాటు65 మందిపురప్రముఖులుపాల్గొన్నారు.

## 'పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి..

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 22 :–ఇచ్చోడ మండలం లోని అడేగాం కే అడేగాం బి లో మండల పశు వైద్యాధికారి గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఆయన మాట్లాడుతూ.. పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పశువులను ఎండ బారి నుంచి కాపాడుకోవాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు, మేత అందించాలని సూచించారు.



# నర్సాపూర్ అంగన్వాడీ లో పోషక విలువల కార్యక్రమం

## ఐసీ డి ఎస్ ఆధ్వర్యంలో 11 మందికి సామూహిక శ్రీమంతం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 22 :- ఇచ్చోడ మండలం లోని నర్సాపూర్,గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం లో ఉండే విటమిన్స్ వాటి ప్రయోజనాలకార్యక్రమంలో భాగంగా నర్సాపూర్లో 11 మంది గర్భవతులకు సీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు ఐసీడిఎస్ సూపర్వైజర్ జె. విమల 1000 రోజుల పోషణ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాల వినియోగం యొక్క ప్రయోజనాలను కూడా ఆమె విశదీకరించారు.కార్యక్రమంలో నర్సాపూర్ పీహెచ్ డాక్టర్ హిమబిందు, హెల్త్ హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఎ అన్ ఏం, ఆశ వర్కర్లు, నర్సాపూర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గర్భవతులు, బాలింతలకు పోషకాహార అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది.

# భూ-భారతి చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సు వాయిదా



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,22(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఈనెల 23న నిర్వహించాల్సిన భూ-భారతి చట్టం అవగాహన సదస్సును అనివార్య కారణాల వలన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఈనెల 24న నిర్వహించనున్నట్లు తహసిల్దార్ జాలీ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మండలంలోని రైతులు ఇట్టి విషయాన్ని గమనించి ఈ నెల 24న మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించే భూ-భారతి చట్టం అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై, వారికున్న భూ సమస్యలను నివృత్తి చేసుకోగలరని ఆమె తెలిపారు.

# విద్యార్థుల కోసం స్టిచ్చింగ్ బట్టలను పంపిణీ

## బోథ్ ఎంఈఓ మహమ్మద్ హుస్సేన్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 22 :- బోథ్ మండలంలో విద్యాధికారి ఎంఈఓ సోమవారం ఉదయం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని విద్యార్థిని విద్యార్థుల సంబంధించిన కుట్టించి బట్టలను ఐకెపి ఎపిఎం సీసీలతో కలిసి క్లస్టర్ వారీగా బట్టలను కుట్టించడం కోసం బట్టలను స్థానిక ఎమ్మార్పీ భవనంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బట్టలను సక్రమంగా కుట్టి తిరిగి పాఠశాల పున ప్రారంభం రోజు తిరిగి ఎం ఆర్ సి భవనము ఎంఈఓ కార్యాలయంలో అప్పగించాలని ఐకెపి సీసీలను టైలర్ లను కోరారు. ఈ స్టిచ్చింగ్ బట్టల పంపిణీ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం మాధవ్ సీసీలు ఎం గంగాధర్ సంజీవ్ బి గంగాధర్ మౌనిక సుభద్ర లక్ష్మయ్య విజయలక్ష్మి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్ మండల ఎడ్యుకేషన్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు రమేష్ దత్తు వసంత ప్రవీణ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అండగా సీఎం రిలీఫ్ ఫండ్

కల్వకుర్తి నియోజకవర్గం లోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యు. తిరుపతమ్మ వైఫ్ ఆఫ్ అంజయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధులు కింద 22 వేల ఐదు వందల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కు ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేశారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాధగోని సాంబయ్య గౌడ్ గజె శ్రీను కు చెక్కును అందించారు. ఈ సందర్భంగా బాధగోని సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ ఇప్పుడున్న కాలంలో కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోవాలంటే లక్షలతో ఖర్చు అవుతున్నందున పేద నిరుపేదలకు హాస్పటల్లో ఖర్చు ఎక్కువ అవుతుండడంతో సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల 35% పేద నిరుపేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని ఆయన అన్నారు. యువ నాయకులు మాజీ వార్డు సభ్యులు జమ్ముల బాలచందర్ , రేపని రమేష్, రేపని సహదేవు, దేరంగుల వెంకటయ్య పాల్గొన్నారు.

# సిసి రోడ్లను ప్రారంభించిన చెరుకు శ్రీనివాసరెడ్డి





మెదక్ జిల్లా చేగుంట మండలం ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక ) చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన 8 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కన్యరం కౌంశెట్టి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, సంతోష్ యాదవ్, బోనాల గ్రామ అధ్యక్షులు రమేష్ ఇబ్రహీంపూర్ గణేష్ యాదగిరి కరుణాకర్ స్వామి మహేష్ మల్లేష్ రాములు చంద్రం సుమ న్ మల్లేష్ నరేష్ రమేష్ పాల్గొన్నారు

# 23వ, వార్డ్ కూలీ లైన్ లో 12 కరెంట్ పోల్స్, కరెంట్ తీగలు నిర్మాణం

## మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీలో కరెంటు సమస్యలు పరిష్కరించాలని ప్రతి వార్డులో మిడిల్ పోల్స్, డ్యామేజ్డ్ పోల్స్, ఎక్స్ టెన్షన్ పోల్స్ నిర్మాణం చేసి కరెంటు తీగలు అమర్చి ప్రజలందరికీ నాణ్యమైన నిరంతర 24 గంటల విద్యుత్ అందించాలని తీర్మానించి నిధులు కేటాయించడం జరిగిందని, దాని లో భాగంగా 23వ వార్డు కూలీ లైన్ కు మంజూరైన 12 కరెంటు పోల్స్ మరియు కరెంటు తీగలను నిర్మాణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ , సౌత్ సెంట్రల్ రైల్వే డి .ఆర్. యు. సి .సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 23 వార్డ్ కూలీ లైన్ లో డాక్టర్ నాగరాజు హాస్పిటల్ వెనుక ఉన్న కుమ్మరి వాడలో మరియు డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ కుప్పాల మల్లమ్మ లైన్ లో త్రీ పేస్ కరెంటు, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని తాను గతంలో విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించగా నిధులు కేటాయించి పనులు మంజూరు చేయడం జరిగిందని అవి ఇంతవరకు నిర్మాణం కాలేదని తక్షణం త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి లో వోల్టేజి సమస్య లేకుండా చూడాలని, తీవ్ర ఎండాకాలం దృశ్య 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించారు. అర్హులైన పేదలందరికీ 200 యూనిట్స్ ఉచిత కరెంటుతోపాటు ప్రజలకు24 గంటల కరెంటు అందిస్తూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులుపొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు లను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించారులి ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, మరియు వార్డు పెద్దలు కత్తెర రవీందర్, మోహన్ రావు, గూడెం కృష్ణ, ఎం. బుచ్చి రాములు, ఆకుల నరసయ్య, వెంకట్, ఫైజుద్దీన్, పురుషోత్తం, శ్రీనివాస్, శేఖర్ ,గౌస్, కుంట రవీందర్, సలీం, కాసిం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'మహాలక్ష్మి'తో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి సంక్షేమ బోర్డు చట్టంకు రవాణారంగ కార్మికులు ఉద్యమించాలి

## - సమిష్టి పోరాటాలతో హక్కులను సాధించుకోవాలి- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా- చాతకొండ నూతన అడ్డా ప్రారంభం-జెండాఆవిష్కరణ





కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 'మహాలక్ష్మి'పథకంతో నష్టపోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట నివారణగా ప్రతి కార్మికుడికి నెలకు రూ. 12వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డులో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అడ్డా ఏర్పాటు చేశారు. అడ్డా ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో అయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాటాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజల సంక్షేమానికి అవసరమయ్యే చట్టాలు కాకుండా ఇబ్బందులకు గురిచేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డుకు ఉద్యమాల ఉధృతిని పెంచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రప్రాధాన్యత ఇవ్వాలని, భీమా సౌకర్యం, పెన్షన్ పథకాలు అమలుచేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పరిస్కారానికి కృషి చేయాలని యూనియన్ నాయకత్వానికి సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఏఐటిసి జిల్లా కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, ఉపాధ్యక్షులు ఆరేల్లి కృష్ణ, నాయకులు గాబ్రియేల్, ఎస్డి పాషా, గోవర్ధన్, సాయి, నరేష్, బాబూరావు, శ్రీనివాస గౌడ్, విజ్జి, బాబు రావు, చాతకొండ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు





జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక) మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు తరలిరావాలని ఎల్కతుర్తిలో జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేయనున్నారని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ పెంట రెడ్డి జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు పాక్స్ చైర్మన్ మచ్చేందర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు అమిత్ కుమార్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్ మైనార్టీ మండల అధ్యక్షులు వహీద్ మండల పార్టీ జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి విజయ్ అబ్రహం మాజి ఎంపీటీసీ లు బస్వరాజు రాములు శంకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో... నంగునూరు విద్యార్థికి రాష్ట్రంలో 2వ ర్యాంకు

## - ఎంపీసీ గ్రూపులో 467 మార్కులు సాధించిన స్పందన



నంగునూరు, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సందెబోయిన స్పందన అనే విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకును సాధించింది. మండల కేంద్రానికి చెందిన సందెబోయిన లక్ష్మి, సురేశ్ దంపతుల కూతురైన స్పందన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 467 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకును సాధించింది. రెండో తరగతి వరకు నంగునూరు లోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో, మూడు నుంచి ఎనిమిదవ తరగతి వరకు సిద్దిపేటలోని బ్రిలియంట్ స్కూల్లో చదివింది. తొమ్మిది నుంచి పదవ తరగతి వరకు సిద్దిపేటలోని వికాస్ హైస్కూల్లో చదివింది. పదో తరగతిలో 9.7జీపీఏ సాధించింది. హైదరాబాదులోని అభ్యాస జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపు చదువుతోంది. మార్చిలో జరిగిన మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో స్పందన 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. స్పందన తల్లిదండ్రులు నంగునూరు చుట్టుపక్కల గ్రామాలలో కూరగాయల అమ్ముతూ తమ పిల్లల్ని చదివిస్తున్నారు. వీరి కుమారుడు సందెబోయిన వికాస్ రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ పద్మపత్ సింఘానియా విశ్వవిద్యాలయం ఉదయపూర్ లో బీటెక్ చదువుతున్నాడు. బీటెక్ లో కంప్యూటర్ సైన్స్(ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్) చదువుతున్నాడు. రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన స్పందనను గ్రామస్తులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన అర్వపల్లి యువ నాగశ్రీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అర్వపల్లి నగేష్, శ్రీలక్ష్మి ల కుమార్తె యువ నాగశ్రీ అత్యున్నతమైన ప్రతిభ కనపరిచారు. నాగశ్రీ ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు 953 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్థానిక ఎస్ ఆర్ కాలేజ్, రోటరీ నగర్ లో విద్యను అభ్యసించిన నాగశ్రీ ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 కి 463 మార్కులు సాధించి, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో మొత్తం 953 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన అరవపల్లి యువ నాగశ్రీని పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# కొండపాక లో పశు వైద్య శిబిరానికి విశేష స్పందన...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 22. వీణవంక మండలం కొండపాక గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒకటే మార్గమని, గ్రామ గ్రామాన పశు పోషకులు పశువులకు విధిగా గాలికుంటు వ్యాధి టీకాలు ఇప్పించాలని,ఈ పశువైద్య శిబిరంలో 217 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందన్నారు. పశువుల ఆరోగ్య మా లక్ష్యమని, పశువులకు సేవలు అందించే ప్రయత్నంలో ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, జె వివో సప్న, ఓ ఎస్ కరుణాకర్, గోపాలమిత్రలు శంకర్, బాబురావు, సురేష్, అజయ్, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 22యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మంగళవారం ఎమ్మెల్యే గృహంలో మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. నూతన అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తుంగ హరికృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా,సహాయ కార్యదర్శి రావుల రవీందర్, కోశాధికారి ఫారునది రవికుమార్,గొట్టిపాముల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకు సాధించిన ఉజ్వల విద్యార్థినీ.

సదాశివపేట, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక)మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో సదాశివపేట ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రబేగం జూనియర్ ఇంటర్ %జజుజ% లో 500 మార్కులకు 489 సాధించి స్టేట్ 5%ష్ట్ర% ర్యాంకు మరియు టౌన్ 1%ర% ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించారు. సీనియర్ ఇంటర్ %ద్వీజ% లో నేహా ఫిర్దోస్ 985 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకు %వీూజ% లో మొమీనా బేగం 950 మార్కులతో టౌన్ ఫస్టు %జజుజ% లో అక్షిత 939 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకును సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో టపాకులు పేల్చి స్వీట్స్ పంచారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో బొకేలతో కళాశాల యాజమాన్యం సన్మానించింది. కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని మూడు గ్రూపుల్లోను కూడా ఉజ్వల విద్యార్థులే టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించడం కళాశాలకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, లెక్చరర్లు నరేష్, సంగమేశ్వర్ రెడ్డి, రాజు, మమత పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని అభినందించిన.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:-ఈ రోజు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పాల్వంచ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లిక్కి కోటేశ్వరరావు. కుమారుడు లిక్కి విశ్రుత్ 994 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లిక్కి విశ్రుత్ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.!

కొండపాక, ఏప్రిల్ 22,(తెలంగాణ పత్రిక):కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తుందని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర,జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని విశ్వనాథ్ పల్లి, రవీంద్ర నగర్ డబుల్ బెడ్ రూమ్ హనుమాన్ దేవాలయ ఆవరణలో సిఐటియు కొండపాక మండల విస్తృత సమావేశం నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా కాముని గోపాల స్వామి హాజరై మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెకు సమయత్వం కావాలని సంఘటిత, అసంఘటితరంగా కార్మికుల ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా నిత్యవసర సరుకుల ధరలు కార్మిక పేద ప్రజల జీవితాలను అతలకు తలం చేస్తున్నాయని అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందన్నారు.బిజెపి కార్పొరేట్ ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందన్నారు.12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని,సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తుందని కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన



తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్, హమాలీ కార్మికులు,వివిధ ప్రజా సంఘాల కార్మికులు ఆరుట్ల నర్సింలు, కొమ్ము నర్సింలు, పల్లె శ్రీనివాస్, కొమ్ము ఆంజనేయులు ఎర్రబోయిన కనకయ్య, జంగిటి కనకయ్య, రోడ్డ శ్రీనివాస్, గొడుగు నారాయణ, దాసరి రాజు, ఆంజనేయులు, యాదయ్య, బర్మ యాదయ్య, అనలు కనకయ్య, డబ్బేటా పరుశురాములు, వెంకటయ్య, జాలిగామ లక్ష్మి, మల్లమారి నరసవ్వ, పసుల రజిత, ప్రమీల, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల వికాసం



నంగునూరు, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శారీరక మానసిక వికాసం జరుగుతుందని గట్లమల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా, కొండరాజు పల్లి, గట్లమల్యాల గ్రామాలలో మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు, స్కూల్ యూనిఫామ్ ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మధ్యాహ్న భోజనం అందివ్వడంతో పాటు ఎలాంటి ఫీజులు వసూలు చేయరని చెప్పారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు డిజిటల్ ద్వారా విద్యను బోధిస్తారని తెలిపారు. కొండం రాజు పల్లి, ఖాతా, గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాలల్లో 5 వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులచే గట్ల మల్యాల ఉన్నత పాఠశాలను సందర్శింపజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో డిజిటల్ తరగతులను వీక్షించారు. విద్యార్థులకు ప్రయోగశాల, గ్రంథాలయం, స్పోర్ట్స్ గదిని చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, ఉపాధ్యాయులు రామస్వామి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ



మఠంపల్లి, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వర్ధాపురం గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు నందిపాటి సోమయ్య తల్లి నందిపాటి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి నందిపాటి సోమయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య , మండల సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి భూక్యా అశోక్ నాయక్ , మండల ఉపాధ్యక్షులు ఇరిగెల వెంకటరెడ్డి, మండల నాయకులు బానోతు కోట నాయక్, వర్ధాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల సైదయ్య , మాజీ సర్పంచ్ కృష్ణయ్య , బత్తుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీసీ టాపర్గా నిలిచిన నార్ల రోషిని



గొల్లపల్లి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక) నేడు విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో గొల్లపల్లి మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 104 మంది విద్యార్థులు హాజరుకాగా 80 మంది ఉత్తీర్ణులైనారు ఉత్తీర్ణత శాతం 76 అదేవిధంగా కళాశాల లో టాపర్ గా నిలిచిన నార్ల రోషిని ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 929 మార్కులు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఏ మల్లయ్య సీనియర్ అధ్యాపకులు ఎం రమేష్ విద్యార్థులను అభినందించారు

## పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి:మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో మంత్రి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను అందించడంతో పాటు కంప్యూటర్ పై అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా నూతన విద్య బోధనను అందించడం జరుగుతున్నదని అన్నారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, పిల్లల్లోచైతన్యంతీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు.



# రామగుండం గురుకుల విద్యార్థుల ప్రభంజనం

## - కార్పొరేట్ కళాశాలకు ధీటుగా నూరు శాతం ఉత్తీర్ణత




రామగుండం /గోదావరిఖని:ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక (ప్రతినిధి) ఇంటర్మీడియట్ ఫలితాల్లో రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ ఫలితాల్లో రామగుండం సెకండియర్ బైపిసిలో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 36 మంది విద్యార్థులకు గాను 31 మంది ఏ గ్రేడ్ లో, నలుగురు బి గ్రేడ్ లో, ఒకరు సి గ్రేడ్ లో ఉత్తీర్ణులు అయ్యారు. సెకండియర్ బైపిసి గ్రూప్ లో 1000 మార్కులకు గాను 985 మార్కులతో తలారి శ్రావణి కళాశాల టాపర్గా నిలిచింది. ఎంపిసిలో 95శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఇందులో 36 మంది విద్యార్థులకు గాను 32 మంది ఏ గ్రేడ్ లో, ఒకరు బి గ్రేడ్ లో ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ ఎంపిసి గ్రూప్ లో 1000 మార్కులకు గాను 941 మార్కులతో ఇ.అక్షిత కళాశాల టాపర్గా నిలిచింది. ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో బైపిసి, ఎంపిసిలో 85శాతం మంది ఉత్తీర్ణులై గురుకుల కళాశాలకు మంచి పేరును తీసుకు వచ్చారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మాధవి, కళాశాల ఎస్ఎంసి చైర్మన్ గంగుల దివ్య, కళాశాల జెఎసి రజిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, ఉపాధ్యాయులు రజిత, లత, నర్మద, పేరెంట్స్ కమిటీ నాయకులు బాడె క్రాంతి కుమార్, దుర్గం మురళీధర్, సంకె సతీష్, రాజేశ్వర్ రావు లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి

వనపర్తి జిల్లా ఏప్రిల్ 22 పెబ్బేరు తెలంగాణ పత్రిక: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరయ్యి కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడారు 1970 నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా పోక్సో యాక్ట్ బాల్యవివాహాల చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం, సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కను నాటి ఆ మొక్కకు ధరణి




అని నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రామంచ బడిలో మాతృ వందనం

## - ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు - తల్లులకు పాద పూజ చేసిన విద్యార్థులు




చిన్నకోడూరు, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాతృ వందనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లులకు విద్యార్థులు పాదపూజ చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్లా షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పెద్దల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు పెద్దల విలువను తెలియజేసేందుకే వీడ్కోలు సమావేశంలో విద్యార్థుల తల్లులకు పాదపూజ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పిల్లలు ఎల్లప్పుడూ పెద్దల ఆశీర్వాదం తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల అభిరుచికి అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని చదువుకునేలా మార్గదర్శనం చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాగస్వాములు అయ్యారు. ఉపాధ్యాయురాలు వాణి 25 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు యంసాని సురేశ్ కుమార్, వరప్రసాద్, లలిత, సునీత, నాగమణి, వాణి, స్వరూప విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా??ఏ చంద్రశేఖరంఆదేశాలతో6,22,500 సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ

జహీరాబాద్ (ప్రతినిధి ఏప్రిల్22( తెలంగాణ పత్రిక )జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాలకల్ కోహిర్ జహీరాబాద్ మండలాల గ్రామాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాయకులు న్యాలకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు కోహిర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు గారు పంపిణీ చేశారు అనంతరం లబ్దిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మాజీ మంత్రి డా??ఏ చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి



నర్సాపూర్ (ప్రతినిధి ఏప్రిల్:22( తెలంగాణ దినపత్రిక )నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండల కేంద్రం లో వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బోనస్ ఇస్తున్నామని రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు:తహసీల్దారు లక్ష్మి



వనపర్తి జిల్లా పెబ్బేరు22 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) బుధవారం ఉదయం 9 గంటలకు పెబ్బేరు క్లస్టర్ పరిధిలో కంచిరావుపల్లి గ్రామ రైతు వేదిక నందు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని పెబ్బేరు తహసీల్దార్ డి లక్ష్మి పేర్కొన్నారు. ఇట్టి అవగాహన సదస్సుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ డి సుబ్రహ్మణ్యం హాజరవుతున్నారు. ఈ సదస్సులో ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం వలన రైతులకు లాభాలు మరియు సందేహాలకు నివృత్తి చేస్తారు. రైతులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ లక్ష్మి తెలిపారు.

## విద్యార్థి ఫోటోతో కూడిన ప్రగతి పత్రాలు....



నంగునూరు ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులకు వారి ఫోటోతో కూడిన ప్రగతి పత్రాలను ముద్రించి అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ పాఠశాలలో ఏడవ తరగతి ఉపాధ్యాయుడు ముక్తి రాజు తన తరగతికి చెందిన ప్రతి విద్యార్థి ఫోటోతో పాటు క్లాస్ టీచర్ ఫోటో స్కాన్ చేసి ప్రగతి పత్రంలో వచ్చే విధంగా అప్లోడ్ చేశారు. వీటిని ప్రింట్ తీసి విద్యార్థులకు బుధవారం పాఠశాలలో నిర్వహించే పేరెంట్, టీచర్స్ సమావేశంలో తల్లిదండ్రుల సమక్షంలో ఏడవ తరగతి విద్యార్థులకు అందజేస్తామని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ప్రగతి పత్రాలపై ఫోటోలను ప్రింట్ చేసి అన్ని తరగతుల విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందిస్తామన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత...



నంగునూరు, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల పరిధిలోని సంతోష్ నగర్ కు చెందినదండ్ల చంద్రయ్యకు రూ. 32,500లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల రమేశ్, తిప్పని రమేశ్, కుసుంబ రాజేశం గ్రామ అధ్యక్షుడు మాటూరి మల్లేశం, దండ్ల కొమురెల్లి, దండ్ల సంపత్, ఎర్ర రమేశ్, మంగళారపు వెంకటేశ్ పాల్గొని సీఎం రేవంత్ రెడ్డికి, దేవులపల్లి యాదగిరికి ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి సీతక్కకు టీఎన్జీవో ఉద్యోగుల సంఘం డైరీ అందించిన ఉద్యోగులు.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను ములుగు క్యాంప్ ఆఫీస్లోమర్యాదపూర్వకంగా కలిసి టీఎన్జీవోస్ యూనియన్డైరీఅందచేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనుపరిష్కరించాలని, మే నెలలో వేసవి సెలవులు మంజూరు చేస్తూ సర్కులర్ జారీ చేయాలని, టి హెచ్ ఆర్ అమలు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.మంత్రిసానుకూలంగా స్పందించి తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షులు గద్దం రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వి.ఉదయ్ కుమార్ రెడ్డి, పబ్లిసిటీ సెక్రెటరీ ఎం.వరం సింగ్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, పుట్ట దేవిక, దేవకి, రోజా రాణి మొదలగువారు పాల్గొన్నారు.

# భూమి అక్రమ రిజిస్ట్రేషన్ పై కలెక్టర్ కు ఫిర్యాదు



బోథ్, ఏప్రిల్ 22,తెలంగాణ పత్రిక ప్లాట్ లు గా ఉన్న భూమిని వ్యవసాయ భూమిగా ధరణిలో రిజిస్ట్రేషన్. నాలా ను రద్దు చేసి మరీ రిజిస్ట్రేషన్. మాజీ ప్రజా ప్రతినిధి హస్తం ఉందంటూ ఆరోపణ. బోథ్ మండలం పొచ్చెర గ్రామపంచాయతీ పరిధిలో గల గతంలో షుగర్ ఫ్యాక్టరీ గా ఉన్న భూమిని సదరు వ్యక్తులు 2010కి ముందు వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చి ప్లాట్లు విక్రయించారు. ఈ విషయమై మంగళవారం ధన్నూర్ (బి) గ్రామానికి భూ భారతి కార్యక్రమానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు ప్లాట్లు కొన్న భాదితులు వినతి పత్రం అందజేశారు. తాము కష్టపడి కొనుగోలు చేసిన ప్లాట్లకు భద్రత కల్పించాలని క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి తమ ప్లాట్లను మాకు అప్పగించి. అక్రమంగా అదే సర్వే నంబర్లతో వ్యవసాయ భూమిగా మార్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న దస్తావేజులను రద్దు చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. వివరాల్లోకి వెళితే పోచ్చేర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 48, 53 సర్వేనంబర్లల్లో ఈ ప్లాట్లు విక్రయించిన భూమికి 2013లో వ్యవసాయ భూమి నుండి నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ కింద కన్వర్ట్ కూడా చేశారు. దాదాపు 100 మంది వరకు ఈ ఖాళీ ప్లాట్లను సామాన్య మధ్యతరగతి కుటుంబీకులు భవిష్యత్తులో రెట్లు వస్తాయి అని ఆశతో కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ఫ్లాట్ల సైతం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు సైతం సదరు పట్టేదారులు రిజిస్ట్రేషన్లు కూడా చేసి ఇచ్చారు. తీరా చూస్తే అదే సర్వే నెంబర్ ను సదరు పట్టేదారు ఈ సంవత్సరం ఇదే నెలలో మరో వ్యక్తికి 2013లో ఉన్న నాలా కన్వర్షన్ ను సంబంధిత అధికారులతో రద్దుచేసి వ్యవసాయ భూమిగా మలిచి ఇతరులకు ధరణి పోర్టల్ లో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కానిచ్చేశారు. ఈ విషయము ఆలస్యంగా తెలుసుకున్న అదే సర్వే నంబర్ లో గతంలోనే ప్లాట్లు కొన్న బాధితులు మా ఫ్లాట్లు మాకు చూపించాలని కోరుతూ ఇటీవలే తహసీల్దార్, ఆర్డీవో, మంగళవారం జిల్లా కలెక్టర్ కు సైతం వినతి పత్రం సమర్పించారు. ఏదేమైనప్పటికీ సదరు ప్లాట్లు కొన్న భాదితులు ప్రభుత్వ యంత్రాంగం న్యాయం చేస్తుందో లేదో చూడాలి.

# అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తన్విక కలెక్షన్ ప్రారంభం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 22): ఖమ్మం : బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను తన్విక కలెక్షన్ ను ప్రారంభించింది . ఈ శుభసందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ , నమ్మకం శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తుంది . మలబార్ తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోంది . అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా బంగా రు ఆభరణాల తరుగు చార్జీల పై 25 శాతం వరకు తగ్గింపు , ప్రీషియస్ ఫోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు మరియు వజ్రాల విలువపై కూడా 25 శాతం వరకు తగ్గింపు అందిస్తోంది . మలబార్ గోల్డ్ డైమండ్స్ ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టడానికి ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయి . ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి అడ్వాన్స్ బుకింగ్లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోంది . వినియోగదారులు తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10వ శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు . బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చు . బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ ధర ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానినే తుది ధరగా నిర్ణయిస్తారు తద్వారా కస్టమర్లకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుంది . అక్షయ తృతీయ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద 'తన్విక' అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి . దైవత్వం నుండి ప్రేరణ పొంది నిష్కళంకమైన హస్తకళ్ళ ద్వారా జీవం పోసుకున్న ప్రతి ఆభరణం కాలాతీత సంప్రదాయాలు ఈ పండుగ కాలం సమృద్ధిని ప్రతిబింబిస్తుంది . ఈ పండుగ ఆఫర్ల గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ శ్రేయస్సు కొత్త ఆరంభాల శుభదినంగా అక్షయ తృతీయ పర్వదినం అపారమైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. సాటిలేని విలువ కాలాతీత డిజైన్లను అందించడం ద్వారా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వద్ద మా కస్టమర్లకు ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నాము మా కృతజ్ఞతను వ్యక్తపరచడానికి మా విలువైన కస్టమర్లతో శాశ్వత సంబంధాలను ఏర్పరుచుకోవడానికి ఈ ప్రత్యేకమైన ఆఫర్లు ఒక మార్గం అన్నారు . సౌభాగ్యాన్ని స్వాగతిం చడానికి కొత్త ఆరంభాలకు శ్రీకారం చుట్టడానికి అక్షయ తృతీయ పర్వదినాన్ని ఒక శుభసమయంగా అందరూ భావిస్తారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక , డాక్టర్ దివ్య , సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆకాంక్ష , స్టోర్ హెడ్ విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నీ హెడ్ , షోరూం మేనేజర్ రామారావు , హెచ్.ఎన్ ఏ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు .

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





బోథ్, ఏప్రిల్ 22,తెలంగాణ పత్రిక రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కులు కాపాడటానికి, రైతులకు భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, భూమికి సంబంధించిన రికార్డులు ఆన్లైన్ ఆఫ్ లైన్ ఉండటం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు గ్రామస్తులు మేళతాళాలతో ఆహ్వానించగా విద్యార్థులు గౌరవ వందనం సమర్పిస్తూ వేదిక దగ్గరికి తీసుకు వచ్చారు అనంతరం జిల్లా అధికారులు, గ్రామస్తులు జాతీయ ఉత్తమ పరిపాలన అవార్డు అందుకున్న కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ తీర్చనిఅనేక సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చేస్తుందని, జిల్లా లెవల్లో కూడా అప్పీల్ కు అవకాశాలు ఉన్నాయని, ల్యాండ్ ట్రిబ్యునల్స్ కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరికి భూదార్ కార్డులు అందిస్తామని, సాదాబయ్ నామ సమస్యలు, అసైన్డ్ భూముల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామ పరిపాలన అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ధన్నూర్ గ్రామంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పొలంబాట కార్యక్రమంలో పంట పొలాలకు త్వరలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు వేయిస్తామని, అటవీ రెవెన్యూ అధికారుల సంయుక్త సర్వే నిర్వహించి అర్హత కలిగిన రైతులకు పట్టాలు అందించే కృషి చేస్తామని తెలిపారు అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి అర్హతలు తెలుసుకున్నారు. భూభారతి చట్టానికి సంబంధించి నాటిక వేసిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు వేసిన నాటకానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో టి వినోద్ కుమార్, బోథ్ మండల స్పెషల్ ఆఫీసర్ వాజిత్, మండల తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ విస్తీర్ణ అధికారి, ఏపీవో, ఏపీఎం, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుకు మేలు

## ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు:మంత్రి సీతక్క.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలనుపరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం. చేసుకోవాలని సూచించారు. అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎం పి డి ఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు

## వడ్ల బస్తాలు రోడ్డుపైన వేసి నిరసన తెలిపిన రైతులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్ లలో వడ్ల కాంటలు పూర్తయి వారం రోజులు గడిచిన వడ్లు బస్తాలు అక్కడే ఉండడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి పైన వడ్ల బస్తాలు వేసుకొని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు ఆరుకాలం పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్న బస్తాలు మాత్రం అక్కడే ఉన్నాయని, దానికి అధికారులు మాత్రం రైతులె బాధ్యులు అంటూ చేతులు మునుపెన్నడూ లేనివిధంగా లారీలతో రవాణా చేస్తామంటూ ప్రభుత్వం తోపాటు అధికారులు చెప్పడం అట్టి రవాణా మాత్రం నత్తనడక సాగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు వర్షకాలం ఉంచుకు రావడంతో ఒకవేళ వర్షం వస్తే పరిస్థితి ఎలా ఉంటుందని ఎవరు నష్టపోతారని ప్రశ్నించారు, స్థానిక ఎస్సై ప్రేమానందం రైతులు చేస్తున్న నిరసన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని అనంతరం రైతులు మాట్లాడుతూ రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకోని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు నిరసన కార్యక్రమంలో రైతులు గంట శీను. రమేష్, రాజు. చిలక స్వామి. శంకరయ్య. చిలక అంజయ్య. జిల్లాల రాజయ్య. తదితర రైతులు పాల్గొన్నారు

# సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల (తెలంగాణ పత్రిక )ఏప్రిల్ 22.సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయమును కాంగ్రెస్ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించి ఉచిత కోచింగ్ సెంటర్ తో పాటు ఉచిత సౌకర్యాలు కల్పిస్తూ డీఎస్సీ పోటీ పరీక్షలు కోసం చదువుకుంటున్న విద్యార్థి విద్యార్థులను పలకరిస్తూ మంచి మార్కులు సంపాదించి ఉద్యోగాలు తెచ్చుకోవాలని కోరారు.గ్రంథాలయం కమిటీ సభ్యులను అభినందిస్తూ, పుస్తకాల కోసం ఇతర సౌకర్యాల కోసం తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టణ కౌన్సిలర్ అన్నం అనిల్,నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, జెట్టి లింగం,తిరుమల గంగాధర్, ముల్క ప్రసాద్ ,పేట భాస్కర్, ఎలిశెట్టి గంగారెడ్డి, వృద్ధుల సంక్షేమ సంఘం ప్రభాకర్, స్మారక గ్రంథాలయం నేతలు చెన్న విశ్వనాథం,రాచకొండ పెద్దదేవయ్య,రాస భూమయ్య,సుతారి రాములు,ఎండి మౌలానా, ఎన్నం రాధతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి..!

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

### పొట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు.-సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి




హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక: హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల వివరాలు సేకరించి వారి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల పై అవగాహన కల్పించాలని బడిబాట కార్యక్రమాలను విజయవంతం చేసి విద్యార్థుల సంఖ్యను ప్రభుత్వ పాఠశాలలో పెంచడం కోసం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి అనంతరం డిఇఓ శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మశ్రీ ఉపాధ్యాయులు బిక్షపతి నాయక్ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



గొల్లపల్లి ఎప్రిల్ 22(తెలంగాణ పత్రిక) గొల్లపల్లి మండలంలోని భీం రాజ్ పల్లి గ్రామంలో ఆలయ భూదాతలు చింతపండు తిరుపతిరెడ్డి- శశికళ దంపతులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు బుధవారము గురువారము రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు బ్రహ్మశ్రీ అత్తులూరి బాల శంకర శాస్త్రి( ఆంధ్రప్రదేశ్ ), బ్రహ్మశ్రీ నాగుల మల్యాల వీరాచార్యులు( పెద్దపల్లి ) వేద బ్రాహ్మణుల కమిటీ బృందం కరకముల చేత పూజలు నిర్వహించబడును.నేటి బుధవారం గణపతి పూజ, స్వామివారికి విశేష అభిషేకము, అగ్ని ప్రతిష్టాపన హెూమాలు నిర్వహించబడును. సాయంత్రం ఐదు గంటలకు మహిళల చేత సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించబడును. అలాగే 24 గురువారం రోజున, సర్వదేవత హెూమాలు, మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేక, తీర్థ ప్రసాద వితరణ, ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్ కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికే 'భూభారతి'




చిట్యాల (తెలంగాణ పత్రిక):భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ హేమ ఆధ్వర్యంలో భూభారతి 2025 రెవెన్యూ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే, కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ ఆర్డిఓ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను దోషులుగా నిలబెట్టిందన్నారు.ధరణి లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించి రైతులు ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ధరణి వ్యవస్థలో సరైన మార్గదర్శకాలు లేక పొరపాట్ల సవరణకు కలెక్టర్కు మినహా ఏ అధికారికి అవకాశం లేదని, దీంతో వేల సంఖ్యలో సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. భూ భారతి చట్టంలో ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు, అప్పీల్ చేసుకుని సమస్య పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. భూముల వివరాలు ప్రతి సంవత్సరం డిసెంబరులో వెల్లడవుతాయన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి.!

### హుస్నాబాద్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం



హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 22 ( తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ధరిత్రి దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ ఈ చరాచర జీవకోటికి ఉన్నది ఒకే ఒక గ్రహం భూమి దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అధిక మొత్తంలో పచ్చని చెట్లు నాటడం వల్ల ఈ భూమిని మరియు నీరు, గాలి లాంటి సహజ వనరులను సంరక్షించుకోవలసిన అవసరం ఉంది అని విద్యార్థులు అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నైనా దేవి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ వడ్నాల చంద్రమౌళి, జి విజయ, డాక్టర్ సబీఫ్ ఫాతిమా, డాక్టర్ అనిత, బి సుధా మాధురి, కే రాజ్యలక్ష్మి, వి శ్రీనివాస్, సిహెచ్ రమేష్, జె పరుశురాం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి ని కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 22:- మంగళవారం నిజామాబాద్ జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్. భరతలక్ష్మి ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి పి. సాయి చైతన్య పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీస్ కమీషనర్ ని స్వాగతిస్తూ అభినందించారు. అనంతరం పలు విషయాలను చర్చించినట్లు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన గిరిజన విద్యార్థిని



మఠంపల్లి, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రామచంద్రపురం తండాకు చెందిన గిరిజన విద్యార్థిని సౌదాసోత్ చైతన్య తండ్రి రామారావు అనే విద్యార్థిని ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎం పి సి మొదటి సంవత్సరం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించడం జరిగింది. ఈయొక్క విద్యార్థిని హైదరాబాద్ లోని అంబర్ పేట నారాయణ కాలేజీ లో విద్యను అభ్యసించడం జరుగుతుంది.

## మట్టిలో మాణిక్యం జీవన్ చంద్ర



బీర్కూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23:కామారెడ్డి జిల్లాలోనికి ఓ మారుమూల గ్రామంలో మట్టిలో మాణిక్యంలా మెరిశాడు కాదేపురం జీవన్ చంద్ర. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గంలో గల బీర్కూర్ మండలానికి చివరి గ్రామం బరంగ్ ఏడ్గి. ఈ గ్రామం కామారెడ్డి -నిజామాబాద్ రెండు జిల్లాలకు సరిహద్దు గ్రామం. ఆ గ్రామంలోని వ్యవసాయ కూలీలైన కాదేపురం చిన్న గంగాధర్ - అనిత దంపతుల ఏకైక కుమారుడు జీవన్ చంద్ర. ఈయన బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకొని, ప్రభుత్వం నిరుపేద దళిత విద్యార్థులకు చేయూతను అందించే బెస్ట్ అవలేబుల్ పథకంలో నస్రుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తాలో గల శ్రీ వెంకట సాయి విద్యానికేతన్ లో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుకున్నాడు. అనంతరం బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ 10వ తరగతులను అభ్యసించాడు. తదనంతరం బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ శివారులో గల తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో 916 మార్కులను సాధించి, ఇటు తల్లిదండ్రులకు అదేవిధంగా బరంగ్ ఏడ్గి గ్రామానికి అటు చదువుకున్న కళాశాలకు వన్నె తెచ్చాడు. ఇలాంటి ఆణిముత్యం మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు..

### ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 468/470..- ఇంటర్ సెకండ్ ఇయర్ లో 994/1000 మార్కులు..- విద్యార్థులను అభినందించిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థలు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక) నేడు విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. అద్భుతమైన ఫలితాలతో నెంబర్ 1 స్థానంలో నిలిచారు. ఎంపీసీ లో ఫస్ట్ ఇయర్ లో 470 మార్కులకు గాను 468 మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించారు. 468 మార్కులతో లక్ష్మి ప్రసాద్, పి అశ్రీత, రక్షిత, శృతి, సహస్ర, స్నిగ్ధతో పలువురు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో శ్రీనిత, 437 మార్కులతో మధురిమా సత్తా చాటారు. ఎంఈసి లో 500కు గాను 496 మార్కులతో వికాస్ కుమార్, సిఇసి లో 500కు 491 మార్కులతో రాశి కుమారి అగ్రస్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో బైపీసీలో 1000 మార్కులకు గాను 994 మార్కులతో ఏ వైశాలి, ఎంపీసీ లో 1000 మార్కులకు గాను 993 మార్కులతో హర్షిని, ప్రజ్వలిత రెడ్డి, పి. మృదుల మొదటి స్థానం లో నిలిచారు. ఎం ఇ సి లో 1000 మార్కులకు గాను 983 మర్క్స్ తో మనీషా సిర్వి, సీఈసీ లో 1000 మార్కులకు గాను 981తో తబస్సుబు మొదటి స్థానం ను సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ప్రోత్సాహమువలన ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి అని ఎస్సా ర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల ప్రతినిధులు తెలిపారు. అలాగే 19-04-2025 రోజు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్స్ 48 (పి. సాక్షి), 60 (ఎం. అరుణ ), 246 (బి. వినోద్) , 299 (ఏ. రాకేష్), 528 (జే. శ్రీ హర్షిని), 647 (కె. అక్షయ్ కుమార్), 740 (కె. రాజా రతన్) ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తి గత శ్రద్ధ మరియు చక్కని ప్రణాళిక వలన ఈ ఫలితాలు కేవలం కొంత మంది విద్యార్థులకు పరిమితం కాలేదన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ ఏ సంతోష్ రెడ్డి, డిజిఎం బీ. భగవాన్ రెడ్డి, అకాడమీక్ డైరెక్టర్ కే శ్రీనివాస్, జోనల్ ఇంచార్జి నరేష్ చౌదరి, డిన్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు..

## ప్రతి పాఠశాలకు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నియమించాం

### కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి ,ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లను నియమించడం జరిగిందని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. సోమవారం మరియు మంగళవారం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో జిల్లాలోని అన్ని లోని 553 చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లకు రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటికి ప్రారంభ దశలోనే అణిచివేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. స్టూడెంట్ లాగా కాకుండా మన పిల్లలుగా భావించాలని, పిల్లలలో మనం నమ్మకం అనేది కల్పించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలను చూసి వేరే జిల్లా వారు కూడా మన జిల్లాను ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలపడం జరిగింది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలకు 7 విడతల వారీగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. దాదాపు మొత్తం 2013 మంది ఈ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. అదనపు సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ చైతన్య రెడ్డి ఐపీఎస్ గారు మాట్లాడుతూ పిల్లలపై అసభ్యకరమైన సంఘటన జరిగిన ఎడల ఆ పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పు చేసిన వారిపై కేసు లు నమోదు చేయించాలని తెలపడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గా మీ బాధ్యతలు పిల్లల పట్ల నిర్వహించాలని చెప్పడం జరిగింది. పోక్సో కేసులు జరిగినప్పుడు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలను వివరించారు. ఈ రకమైన కేసులలో తల్లిదండ్రులు మరియు టీచర్ల బాధ్యతలను కూడా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, శ్రీమతి స్వర్ణలత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కామారెడ్డి సుకన్య ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డేవిడ్ రాజ్ హైదరాబాద్ బాల రక్షాబంధన్ సిబ్బంది హాజరయ్యారు

## ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి. సిపిఐ రామకృష్ణ..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 22, ( తెలంగాణ పత్రిక) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. ప్రేమ్ నగర్ శాఖ మహాసభ. బి నారాయణ అధ్యక్షతన. జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా. సిపిఐ రామకృష్ణ. శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు.. కే సుధాకర్. పాల్గొన్నారు సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ. ప్రభుత్వాలు ఎన్ని వచ్చి... మారిన. పేదలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం. డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని గొప్పలు చెప్పినారు. పది సంవత్సరాల పాలనలో ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న. ఈ ప్రభుత్వం. డబల్ బెడ్ రూమ్లు ఇవ్వడంలో ఆలస్యం చేస్తా ఉన్నారు. ప్రేమ్ నగర్ లో నివాసముంటున్న. ఇల్లు లేని నిరుపేదలకు. వెంటనే డబల్ బెడ్ రూమ్ సాంక్షన్ చేయాలని. సిపిఐ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ మహాసభలో. కే సుధాకర్. శ్రీరామస్వామి. ఎస్ కొండలయ్య వెంకటేష్. క్రాంతి. వెంకటేష్. సాయి తేజ. ధర్నా సల్మాన్. రఘు తదితరులు పాల్గొన్నారు నూతన కమిటీ అనంతరం సిపిఐ రామకృష్ణ ప్రకటించడం జరిగింది ప్రేమ్ నగర్ కార్యదర్శిగా. టి. రఘు. సహాయ కార్యదర్శిగా. భాస్కరు. ను....ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. కమిటీ సభ్యులుగా. వెంకటేష్. రమేష్ తదితరులు ఎన్నుకున్నారు..

# భూభారతిపై ప్రతి మండలంలో రైతుల కు అవగాహన కల్పిస్తాం:కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం రామారెడ్డి, బిక్నూర్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రోవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి బిక్నూర్ సదస్సులో మాట్లాడుతూ, రైతుల సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని, ఈ చట్టం ద్వారా రైతుల సమస్యలు తీర్చాలని కలెక్టర్ ను కోరారు. ఈ సదస్సులోఆయా మండల తహసీల్దార్లు,ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## దేశీదారు విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు.. ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 22 :-సొనల మండలం లోని గుర్రలతండా గ్రామంలో కొందరు వ్యక్తులు మహారాష్ట్ర కి చెందిన దేశీదారు లిక్కర్ ఆమ్ముతున్నట్టు కచ్చితమైన సమాచారం మేరకు ఎక్సైజ్ %ాఱ% మరియు సిబ్బంది గుర్రాలతండా గ్రామం లో తనిఖీలు నిర్వహించు చుండగా చౌహాన్ సంజీవ్ మరియు చౌహాన్ కల్పన అనే వ్యక్తులు మహారాష్ట్ర కి చెందిన దేశీదారు అమ్ముతుండగా పట్టుబడినారు, వారి ఇద్దరి వద్ద సుమారు (90.ఏంఎల్) పరిమాణం గల 105 బాటిల్స్ దొరికినవవి, వారిద్దరినీ అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ ఐ విజయలక్ష్మి సిబ్బంది బాపురావు, కార్తీక్, మౌనిక , అరుణ, మయూరి పాల్గొన్నారు. ఎవరైనా దేశిదారు, నాటు సారా కలిగి ఉన్న ,అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపినారు.

## వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన రిసర్చ్ స్కాలర్స్

### సెంట్రల్ యూనివర్సిటీ నుండి రిసర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజిని




హుజూరాబాద్ ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):మంగళవారం రోజు ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ నుండి రిసర్చ్ స్కాలర్స్ హర్షిత మరియు రంజిని తెలంగాణ రాష్ట్రము లో ఉన్నటువంటి వివిధ వ్యవసాయ మార్కెట్ల ను సందర్శిస్తున్నారు. అందులో భాగముగా మంగళవారం రోజు జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డ్ ను సందర్శించి రోజు జరిగే క్రయ విక్రయాలను పరిశీలించి విధి విధానాల గురించి మరియు కాటన్ ఉత్పత్తి గురించి, జీన్నింగ్ మిల్స్ గురించి, తెలుసుకున్నారు. వీరి వెంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మరియు వైస్ - చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పరీక్షలు ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటు లింగన్నపేట ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా రజిత ఆదేశాలమేరకు లింగన్నపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున క్షయ వ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులకు సి.వై టిబి స్కిన్ పరీక్షలు జిల్లాలో మొదటిసారిగా లింగన్నపేట్, గంభీరావుపెట్ ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ పరీక్ష లేటెంట్ టీబీ ఇన్ఫెక్షన్ కొరకు ఉపయోగపడుతుందని, ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా 3 నెలలు పాటు టిబి ప్రివెంట్ థెరఫీ మందులు ఇస్తామన్నారు, కావున టీబీ అనుమానితులు ఈ పరీక్ష చేయించుకోవడం వలన టిబి వ్యాధి బారిన పడకుండా క్షయ వ్యాధి అరికట్టవచ్చిని మండల వైద్యధికారి డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమేష్, టిబి నోడల్ పర్సన్ అమరావతి, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ కె.నాగరాజు, ల్యాబ్ టెక్నిషియన్ వెంకటేష్, సతీష్, ఆశలు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్ లో జారిపడి యువకుడు మృతి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 22. వీణవంక మండల కేంద్రానికి చెందిన దారా రాజేశ్వరరావు - స్వప్న దంపతుల కుమారుడైన క్రాంతి రాజ్ (18), సోమవారం సాయంత్రం సమయాన ప్రమాదవశాత్తు వీణవంక చెక్ డ్యామ్ లో పడి మృతిచెందగా, కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతకగా మంగళవారం ఉదయం చెక్ డ్యామ్ క్రాంతి రాజ్ మృతదేహం లభించిందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని,వీణవంక ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలి



**- ఎమ్మెల్యే ధన్ పాల్**
**- మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్:-22ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యపెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ అన్నారు. ఈమేరకుఆయన జిల్లా విద్యాశాఖ అధికారికి పలుసూచనలు చేశారు. నగరంలోని గౌతమ్ నగర్ ఓల్డ్ స్నేహ సొసైటీ పక్కన విద్య సంక్షేమ మౌలిక వసతులఅభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోనిర్మించనున్న మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనిజామాబాదు నార్త్ విద్య శాఖ మండల వనరులకేంద్ర భవన నిర్మాణ పనులను రూ.40.70 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశామన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్ పాల్ ను విద్యా శాఖ అధికారులుసత్కారించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్,ఎంఈవో వెంకట నారాయణ, ఏఈ ఉదయ్ కిరణ్,కాంట్రాక్టర్ యాదగిరిఅధికారులు,ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, మాయావర్సాయి రం, రంజిత్, సంతోష్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-22 బోధన్ పట్టణంలోప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నిజమాబాద్ జిల్లా ఉమ్మడి ఎక్సైజ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.సబ్ కలెక్టర్, ఏసీపీ ఎక్సైజ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, బోధన్ కాంగ్రెస్ నాయకులు తూము శరత్ రెడ్డి,దాము,నాగేశ్వరరావు,హరికాంత్ చారి, పౌల్, అల్లే రమేష్, సంజీవ్ రెడ్డి, గుండెడి శంకర్ ,తలారి నవీన్, జహీర్ పాల్గొన్నారు. తదితరులు

# కమిషనరేట్‌లో పలువురు ఎస్సైల బదిలీ.. కొందరిపై వేటు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-22 నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు. ప్రత్యేకించి ఆరోపణలు ఉన్న పలువురిని విధుల నుంచి తప్పించారు. జక్రాన్‌పల్లి తిరుపతిని వీఆర్‌కు అటాచ్ చేశారు. అలాగే ఆర్మూర్ పీఎస్ ఎస్సై%-%1 మహేశ్‌ను సైతం వీఆర్‌కు పంపించారు. మెండోరా ఎస్సై నారాయణను వీఆర్‌కు అటాచ్ చేశారు.సీసీఎస్‌లో ఉన్న రమేశ్‌ను ఆర్మూర్ పీఎస్ ఎస్సై%-%1గా నియమించారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచందా పీఎస్ ఎస్సై మాలిక్ రెహమాన్‌ను జక్రాన్‌పల్లి ఎస్సైగా బదిలీ చేశారు. రెండో టౌన్‌లో ఉన్న ఎస్సై యాసిర్ అరాఫత్‌ను మెండోరా ఎస్సైగా నియమించారు. జగిత్యాల్ వీఆర్‌లో ఉన్న సయ్యద్ ఇమ్రాన్‌ను రెండో ఎస్సై%-%1గా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగా.. సీపీ సాయి చైతన్య పలువురి పనితీరుపై అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే తాజా బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి**
**- మిల్లుల అలాట్మెంట్ జరగని కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలి**
**- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలి**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి**
**- ధాన్యం కొనుగోలు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





సిరిసిల్ల, ఏప్రిల్ 22,(తెలంగాణ పత్రిక)యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారంలో ఉద్రిక్తత

**- కిరోసిన్ పోసుకుని ఇద్దరు యువకులు ఆత్మ హత్య యత్నం..**
**- యువకులను కాపాడిన స్థానిక పోలీసులు.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక ))కొత్తగూడెం. పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిపాలక మండలి ప్రమాణ స్వీకారం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది... ప్రమాణ స్వీకారాన్ని వద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు., భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల పరిధిలో జగన్నాధపురం లో ఉన్న పెద్దమ్మ తల్లి గుడికి ఇటీవల కొత్త పాలక మండలి నియమించారు.. జిల్లాలో ఇద్దరు మంత్రులు చేరో కమిటీని వేసుకున్నారు.. ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. గతంలో ప్రమాణస్వీకారం జరిగే సమయంలో కూడా యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడే క్రమంలో ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేశారు.. మళ్లీ అదే కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించే ప్రయత్నం చేయటంతో ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.. పోలీసు బందోబస్తు నడుమ ప్రమాణ స్వీకారం జరిపించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.. కాంగ్రెస్ లోనే రెండు వర్గాలు ఉండటంతో ఈ వ్యవహారం రచ్చకెక్కింది..



# బిఆర్ఎస్ రజిత ఉత్సవ సభకు గులాబీ దండు కదిలి రావాలి

**- పిలుపునిచ్చిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సత్తి నాగేశ్వరరావు యాదవ్.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. సుజాతనగర్ మండల కేంద్రమైన. వేపల గడ్డ. ప్రాంతంలో టిఆర్ఎస్ తలపెట్టిన రజతో సభకు తరలి రావాలని. బిఆర్ఎస్, జిల్లా నాయకులు సత్తి నాగేశ్వరావు యాదవ్ పిలుపునిచ్చారు, 25 సంవత్సరాల. పండగను జయప్రదం చేయాలి. సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున గులాబీ దండు కదిలి రావాలని. ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు గట్టి ఏ బండ్లు పోదాం కొడుకు నైజాము సర్కరోడా. అంటూ పాట పాడుతూ నిజాం కాలం నాటి కొనసాగిస్తుందని ప్రశ్నిస్తే కేసులు పెట్టేది అడిగితే దారులు చేస్తారని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి



వదిలి ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధింపులు గురి చేస్తున్న ఆర్పించారు కాంగ్రెస్ పాలన కేవలం ఏడాదిలోని ప్రజలు భ్రమలు తొలగించిపోయారని కాంగ్రెస్ ను దూరం చేసుకుని తాము ఏమి కూలిపోయేమో ప్రజలంతా గ్రహించారని అన్నారు, సభను సక్సెస్ చేయాలని.నియోజకవర్గ ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు.

# వేంపల్లిలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ



మల్లాపూర్ ఏప్రిల్ 22 2025 (తెలంగాణ పత్రిక) వేంపల్లి ప్రాథమిక పాఠశాల లో బడిబాట పోస్టర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ పడాల మానస ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిబాబు గారు, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మెన్ నూనె వంశీ, మాజీ ఎంపిటిసి లు రాజేందర్ , బిట్ల నరేష్ మాజీ పాఠశాల చైర్మన్ లు వేముల నరేష్ , రొడ్డరాజు ,ఉపాధ్యాయులు , తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22 దండేపల్లి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలోని చింతపల్లి,తానిమడుగు , నెల్కి వెంకటపూర్ గ్రామాల్లో చివరిరోజున జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మరియు హోం మంత్రి అమిత్ షా ఈ మధ్యకాలం లో మాట్లాడుతూ అంబేద్కర్,భారత రాజ్యాంగం ను అవ హేళన చేస్తూ పార్లమెంట్ సాక్షిగా దిగజారుడు మాటలు మాట్లాడి రాజ్యాంగ,మరియు స్వాతంత్ర భారత వానిని అవమాన పరిచడు అని అన్నారు.కేంద్రం లో బీజేపీ మోడీ ప్రభుత్వం గాంధీ ,అంబెడ్కర్ మహనీయుల చరిత్రను కించ పర్చడానికి కుట్ర పన్నుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం లో




రాజ్యాంగాన్ని మహనీయుల స్ఫూర్తి నీ కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో లో అహర్నిశలు శాంతి యుత పోరాటం చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అక్కల శకుంతల ,నాయకులు బొడ్డు కమలాకర్,కంది సతీష్, వనపర్తి మాలిక రవి,గొర్ల మధుకర్,చుంచు చందు,పెంద్రం శ్రీను, మలోవత్ రాజు నాయక్ , మహేందర్, తదితరులు పాటుమండలాల కోఆర్డినేటర్లు , మండల నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.,,

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22 దండేపల్లి దండేపల్లి మండలంలోని ద్వారక గ్రామానికి చెందిన మానవసేవయే మాధవసేవ కార్యక్రమంలో భాగంగా గత కొన్ని రోజుల క్రితం ద్వారక వాస్తవ్యులు అంబడిపల్లి నరసవ్వ కూతురు స్వరూప గోడ కూలి మీద పడి కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుచుండగా గత పది రోజుల క్రితం ఆలోచించి, ఆర్యవైశ్య సంఘం దండేపల్లి,కస్తూరి వెంకటేష్(ద్వారక) మరియు శివ సాయి సేవా సమితి లక్షెట్టిపేట్ ఆధ్వర్యంలో మిత్ర బృందం గ్రూపులలో మరియు స్టేటస్ లో మెసేజ్ పెట్టగానే అందరూ స్పందించి 55.555 రూపాయలు ఇవ్వడం జరిగింది మరియు 25 కిలోల బియ్యం కూడా ఇవ్వడం జరిగింది వీటిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దండేపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎలుగురి వేణు, యువజన సంఘం కోశాధికారి బోనగిరి కిషన్,కస్తూరి వెంకటేష్,పడిగెల శంకరరావు,పత్తిపాక రమేష్,చెరుకు శ్రీనివాస్,మేకల సత్యనారాయణ, జోగినపల్లి రమేష్,జోగినిపల్లి అశోక్,మల్యాల పోచన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,,

# రైతులు కిషన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ 22 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని రైతులను ఉద్దేశించి ఏవో లావణ్య మాట్లాడుతూ 23.4.2025 తేదీ ఉదయం 8 గంటలకు నిజామాబాద్ లో జరుగుతున్న కిసాన్ మేళ కు వ్యవసాయ శాఖ ద్వారా మల్లాపూర్ నుండి బస్ బయలు దేరుతుంది . కిసాన్ మేళ లో150 కిపైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో వ్యవసాయం మరియు అనుబంధ విభాగాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్‌లు, ఎఫ్ బి ఓలు మరియు ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయి .వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు ప్రగతిశీల/ అవార్డు గ్రహీత రైతులచే కొత్త సాంకేతికత పద్ధతులపై వర్క్‌షాప్ ఉంటుంది. కావున ఆసక్తి ఉన్న రైతులు మన గ్రోమోర్ మల్లాపూర్ వద్ద 2 బస్సులు ఉంటాయి . రైతు సోదరులు ఈ అద్భుత అవకాశము వినియోగించుకోగలరు. అని తెలియజేశారు.



# భూభారతి ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రం లోని రైతు వేదిక దగ్గర భూభారతి ఆర్ వో ఆర్ చట్టాల అవగాహన కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా భీమారం మండలాన్ని ఎంపిక చేశామన్నారు. రైతులకి , ప్రజలకి భూ సమస్యలపై భూ భారతి లో ఉన్న ప్రయోజనాలను పూర్తిగా రైతులకు వివరించారు. మే 1 వ నుండి ప్రజలకు ఈ భూభారతి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ భూభారతిలో సామాన్యులకు న్యాయం జరిగే విధంగా విధంగా భూభారతిలో పలు అంశాలు పొందుపరచడం జరిగిందని ఒకవేళ కోర్టు సమస్యలు ఉంటే న్యాయ సలహాకు ఒక లాయర్ ను కూడా ఇవ్వడం జరుగుతుందని రైతులు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆర్డిఓ శ్రీనివాసరావు. జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఎమ్మార్వో సదానందం ఎంపీ ఓ సతీష్ రెడ్డి ఎంపీడీవో మధుసూదన్ మరియు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### చిలుకాని కనకయ్య రైతు గ్రామ మద్దిగంటి...

మండలం భీమారం మంచిర్యాల జిల్లా. భీమారం మండలంలో భూభారతి,ఆర్ వో ఆర్ చట్టాల అవగాహనపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు కనకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ధరణి ప్రవేశపెట్టి అనేకమంది రైతులను ఇబ్బంది పెట్టారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా తమ కష్టాలు తొలగిపోయి తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.



# ఇంటర్ ఫలితాల్లో "సుధా స్కూల్ విద్యార్థుల" ప్రభంజనం




పాలకుర్తి,ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో మా పాఠశాలలో చదివిన విద్యార్థినిలు.... బక్క దీప్తి ఎంపీసీ 464/470 , రాపాక లక్ష్య ఎంపీసీ 462/470, దొంగరి అశ్విత ఎంపీసీ (460/470), ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఫలితాలలో.. మహమ్మద్ ఆషా ఫరేఖ (982/1000), అనంతోజు శ్రీజ (962/1000) సాధించారని తెలిపారు. పాఠశాల స్థాయిలో అందించిన బేసిక్స్, అత్యుత్తమ విద్యా బోధనే స్కూల్ లెవెల్ లో 10/10 రావడమే కాకుండా, ఇంటర్మీడియట్ లో కూడ అదే స్థాయిలో ఫలితాలు సాధించడం,మా స్కూల్ లో అందిస్తున్న నాణ్యమైన విద్యను తెలియచేస్తుందని పేర్కొన్నారు.మారుతున్న కాలంతో పాటు విద్యా వ్యవస్థ కూడా మారుతుందని, టెక్నాలజీని అందుపుచ్చుకోవాలని, ఉ పయోగించుకోవాలని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎ.ఐ క్లాసులను కూడా నిర్వహిస్తున్నామని, ఐఐటీ మరియు నీట్ ఫౌండేషన్ తో పాటు విద్యార్థుల సమగ్ర ప్రగతికి కావలసిన అన్ని వసతులను సమకూరు స్తున్నామని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ ,డైరెక్టర్ నీలిమ తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు రావడం పట్ల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధిహామీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి...

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 22.ఉపాధిహామీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం వీణవంక మండలంలోని ఎలుబాక గ్రామంలో ఉపాధి హామీ పనిని క్షేత్రస్థాయిలో సందర్శించి కార్మికుల యొక్క సమస్యల్ని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ...కార్మికులకు మూడు నెలలుగా చేసిన పనికి కూలి డబ్బులు పడడం లేదని అదే విధంగా చేసిన పనికి కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. రోజుకు 200 నుండి 250 రూపాయలు మాత్రమే పడుతున్నాయని. చట్టంలో పేర్కొన్న విధంగా 307 రూపాయలు రావడంలేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా కార్మికులకు పనిముట్లు ఇవ్వడం లేదని ఏవిధంగా పని చేసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేరళ రాష్ట్రం వలె ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సంవత్సరానికి 200 రూ. రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెడుతుందని ఉపాధి హామీ కూలీలకు మాత్రం బడ్జెట్ పెంచడం లేదని ఉన్న బడ్జెట్ తగ్గించి కార్మికుల శ్రమదోపి గురి చేస్తుందని అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం జరగబోయే పోరాటంలో ఈ ప్రాంతంలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్టెఫిన్, డేనియల్ ,జనగం రమేష్, నల్లగొండ నరసవ్వ , గజంగి పద్మ, మడికొండ మల్లవ్వ, పోలు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు

సదాశివపేట,ఏప్రిల్ 22, ( తెలంగాణ పత్రిక) ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలను సోమవారం ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలతో, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల కృషివల్లేనే నన్ను ఈ స్థాయికి తీసుకురావడం జరిగింది అన్నారు. ప్రజలు తనపై చూపిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం, ఆకుల శివ, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు సురవరం మాధవరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# 27 న రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## -గులాబీ సైన్యాన్ని చూసి పాలకుల గుండెల్లో వణుకు పుట్టాలి
## -గులాబీ జెండా రజతోత్సవ, సభను విజయవంతం చెయ్యాలి

పాలకుర్తి,ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక):తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనపై బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు కదం తొక్కి కదలి రావాలని వారు అన్నారు. ఈ రోజు పాలకుర్తి మండలంలోని గూడూరు, ఈరవెన్ను, తొర్రూర్, బమ్మెర గ్రామాలలో పార్టీ నాయకులతో రజతోత్సవం, బహిరంగ సభ సన్నాక సమావేశం నిర్వహించారు. బహిరంగ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిగతంలో కాంగ్రెస్ పాలనలో పాలకుర్తిని అభివృద్ధికి నోచుకోని పాలకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచానికి చాటి చెప్పిన అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి దయాకర్ రావు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత అమలు కాని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పాలకుర్తి అభివృద్ధి శూన్యంగా మారిందని ఆరోపించారు.బి ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చే పాలకుర్తి గులాబీ సైన్యాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో గొడవలు పక్కనపెట్టి సమిష్టిగా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్రంలోని ప్రజలందరూ ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎంపీపీఎస్ దర్గపల్లి పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే...

పాలకుర్తి,ఏప్రిల్22(తెలంగాణ పత్రిక):మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దర్దేపల్లిలో 5వ తరగతి విద్యార్థులకు వినూత్నంగా విశ్వవిద్యాల యాల్లో జరిగేవిధంగా గ్రాడ్యుయేషన్ డే కనీ వినీ ఎరుగని రీతిలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అధ్యక్షతన ఆ పాఠశాల ఉపాధ్యాయులు జరిపించి అందరి మన్ననలు అందుకున్నారు. 5వ తరగతి విద్యార్థులు ఆ తరగతి పూర్తి చేసుకొని పాఠశాలను విడిచి 6వ తరగతికి వెళుతున్న క్రమంలో ఆ చిన్నారులకు చిరకాలం గుర్తుండి పోయేవిధంగా వారి తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి వారి ఎదుటే వారి పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే జరిపారు .జరుగుతున్నా తీరును చూసి ఆ కన్న తల్లిదండ్రులు ఉప్పొంగి పోయారు. ఆ పిల్లల కళ్ళల్లో ఆనందాన్ని చూసి మురిసి పోయారు. ఈ కార్యక్రమానికి గంటారవీందర్ , జిల్లా పరిషత్ హై స్కూల్ దర్దేపల్లి జి.హెచ్.ఎం డాక్టర్ వెంకటేశం , స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ ఇమ్మడి అశోక్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు చాలా చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని అదిశగా కష్టపడి చదువుకోవాలని ఆకాక్షించారు. ఊరిలో ఉన్నా పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించండి వారి బాధ్యత మేము తీసుకుంటాము వారిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత మాది అని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాష్ వెంకటనర్సయ్య శ్రీనివాస్, పావయ్య, రఘానీరాని, శ్రీనివాస రావు, ఉప్పలయ్య సోమమల్లయ్య,రజిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ



## - గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం
## - ఐసిడిఎస్ సూపర్వైజర్ బి రేణుక ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాలలో జిల్లా పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి ఆదేశాలతో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి రేణుక ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు అనంతరం సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో జరుగుతున్న పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ పిల్లల యొక్క ఐదు డెవలప్మెంట్ ఉండగా అందులో శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి భాషాభివృద్ధి సృజనాత్మకత సామాజిక అభివృద్ధి లాంటివి అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా విద్యను నిర్వహించే కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలపై ఎలాంటి ఒత్తిడి ప్రభావం ఉండదని తెలిపారు ఇందులో భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు ఆరు నెలలు పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి. సూపర్వైజర్ రేణుక మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి. సిహెచ్ఓ రమేష్. ఏఎన్ఎం ఆశాలు గంభీరావుపేట లింగన్నపేట సెక్టార్ల టీచర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు



# మాయమాటలు చెప్పి దుబ్బాక ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పారు

నార్సింగి ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కండ్లకోయ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన శ్రీకాంత్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి పని ఉందని పిలిపించి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పారని ఇటీవల సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటనలో ఎమ్మెల్యే సమక్షంలో కొందరు బలవంతం చేసి బీఆర్ఎస్ కండువా కప్పారని అన్నారు. తాను ఎల్లపటికి కాంగ్రెస్ కార్యకర్త అని కాంగ్రెస్ లోనే కొనసాగుతానని అన్నారు. జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం రాజా గౌడ్,నాయకుడు రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను మభ్యపెట్టి బీఆర్ఎస్ నాయకులు బలవంతంగా పార్టీ కండువాలు కప్పుతున్నారని మండి పడ్డారు. వెళ్లిన వారు బీ ఆర్ ఎస్ పార్టీ లో ఇమడ లేక అభిమానాన్ని చంపుకోలేక తిరిగి కాంగ్రెస్ లోకి వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, తాము తలచు కుంటే మండలం లో బీఆర్ఎస్ పార్టీ లో ముగ్గురు నలుగురు తప్ప పార్టీ మొత్తం ఖాలి చేస్తామని, తాము సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి అలా చేయడం లేదని అన్నారు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, బాచి స్వామి,జహీర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల కూల్చి వేతలు షురూ...

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 22,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ లో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య మూడు జేసీబీల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. సర్వే నంబర్ 168 నుంచి 178లో వెలసిన అక్రమ షెడ్ లను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా కొందరు భారీ షెడ్లు నిర్మించారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన, ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టిన, అనుమతులేనికుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన కఠినమైన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ హెచ్చరించారు.



# చెన్నూరు-పాలకుర్తి రిజర్వాయర్ల పనులు వేగవంతం చేయాలి

**- ఎండాకాలంలో త్రాగునీటి కొరత ఉండొద్దు**
**- నీటిపారుదల శాఖ సమీక్షలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



పాలకుర్తి,ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక)పాలకుర్తి నియోజకవర్గంలో ఎండాకాలంలో త్రాగునీటి కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సిఈ తో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యంగా ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.ఇప్పటి నుంచే నీటి నిల్వలను కాపాడుకునే విధంగా ప్రణాళిక రూపొందిం చాలని అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగిం చేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నీటి నిల్వల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వచ్చే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి చుక్కనీటిని ఉపయోగకరంగా మార్చేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీటి తాకిడి లేకుండా ఉండేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో త్రాగునీటి సమస్యను అధిగమిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కాలువల పూడికతీత సమస్య ప్రధానంగా ఉందని, పలు ప్రాంతాల్లో కాలువల్లో భారీగా పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సక్రమంగా జరగడం లేదని, దీంతో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పైరుల సాగు నిలిచిపోకుండా ఉండేందుకు కాలువల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చిన్నకాల్వల విషయంలో స్థానిక అధికారులతో కలిసి పంచాయతీలు, గ్రామస్థాయి సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని కి వారి శాఖల వారీగా అధికారులు త్రాగునీటి ప్రాజెక్టుల అమలు, నీటి నిల్వల వినియోగ ప్రణాళిక, కాలువల పూడిక తొలగింపు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో నివేదిక ద్వారా వివరించారు. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరాపై తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే ఆరా తీశారు.

# భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం





**- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి**

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక) జహీరాబాద్ టౌన్ ఎస్ వి కన్వెన్షన్ లో జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిషనల్ కలెక్టర్ మాధూరి గారు మరియు అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం %-% విధి విధానాలు వివరించారు.ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం,భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారుభూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారుభూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు రైతు భూముల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి జహీరాబాద్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు ఈకార్యక్రమంలో ఆర్డీవో పి రాంరెడ్డి సిడిసి చైర్మన్ ముబీన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి,జహీరాబాద్ మండల ఎమ్మార్వో,ఎం.పి.డివో డివిజన్ అగ్రికల్చర్ అధికారి బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి మాజీ సర్పంచ్ జగన్మోహన్ మాజీ యం పి టి సి నాగి శెట్టి జుబేర్ పటేల్ యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి బి మల్లికార్జున్ మరియు జహీరాబాద్ మండల మాజీ యం పి టి సిలు మాజీ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి





**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లిలోని గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి ఎస్.అనురాగ్ తోపాటు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఉత్తమ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ర్యాంకు సాధించిన అనురాగ్ తోపాటు జేఈఈ లో క్వాలీఫై అయిన మరో 12 మంది విద్యార్థులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులను చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని అధిగమించడానికి సాధన చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే విజయం మన సొంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, జీడి శ్యామ్,బుర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుకేషన్ డే కార్యక్రమం



నల్లబెల్లి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం పోషణ పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా రుద్రగూడెం అంగన్వాడీ కేంద్రం 2 లో గ్రామ స్థాయిలో పోషణ ప్రతిజ్ఞ,సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గర్భిణీ స్త్రీలకు , పిల్లల కు ఆరోగ్య పరీక్షలు , ప్రీ స్కూల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే , లబ్ధిదారులు వైవిధ్యమైన ఆహారం, పిల్లలకు చిరుతిళ్ళు గా జంక్ ఫుడ్ కాకుండా పండ్లు , మిల్లెట్స్ తో చేసిన వాటి పై పోషకాహార ప్రదర్శన జరిగింది .మేడిపల్లి పిహెచ్ సి డాక్టర్ జ్యోతి గర్భిణీ ల లో మానసిక సంతులత- ఆరోగ్య శిశువు జననం కోసం సలహాలు సూచనలు చేశారు.ఆయుష్ డాక్టర్ విజయ లక్ష్మీ గర్భిణీ స్త్రీలు సుఖ ప్రసవం కోసం సూచించిన వ్యాయామం లు చేయాలని సూచించారు.ముఖ్య అతిథిగా సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ ప్రతీ తల్లి బిడ్డ ల క్షేమం కోసం మొదటి వెయ్యి రోజులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు ఇవ్వాలని , 6 నెలల వరకు కేవలం తల్లిపాలు ఇస్తూ 6 వ నెల నిండిన తర్వాత అనుబంధ ఆహారం సరైన నాణ్యత,పరిమాణంలో తినిపించాలని సూచించారు . ప్రతీ తల్లీ బిడ్డ ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలలో వయస్సుకు తగిన బరువు,ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలనీ చెప్పారు. రక్తహీనత ఎదుగుదల లోపాలకు సరైన పోషకాహారం అవసరం అన్నారు. హెల్త్ సూపర్ వైజర్ కనక లక్ష్మీ మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ, బాలింత తన బిడ్డ కోసం ఒక పూట అదనపు పోషకాహారం తప్పని సరిగా అంగన్వాడీ కేంద్రాలలో తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ సేవలపై విస్తృత అవగాహన ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కస్తూరి, పద్మావతి, పూలమ్మ, ఆరోగ్య సిబ్బంది అనురాధ,అనిత ఆశా కార్యకర్తలు లలిత, ప్రేమలత, జయ, సుకన్య, తల్లులు , కిషోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

**- పిప్రిలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):ఇటీవల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ మరియు ఉద్యమ నేత మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, టపాసులు పేల్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అశోక్ బాలేరావ్ మాట్లాడుతూ ... మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాదించడం హర్షనీయమన్నారు. ము ప్పై యేళ్లుగా ఉ ద్యమాన్ని నడిపిన అలసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా బావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంద సంఘాల కార్యకర్తలందరికి అభినందనలు తెలిపారు. ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘ అధ్యక్షులు బర్కుంట పోశెట్టి, ఉపాధ్యక్షులు పంగెర సాగర్,రాములు, రవి, సొంగ సురేష్, సాయన్న, యువకులు రాకేష్, రమేష్, ప్రసన్న, జగన్, ప్రవీణ్, రిగన్, వసంత్, ఆకాష్ నవీన్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్ సెంటర్ మరియు ఐకెపి వరి ధాన్యం సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్మంగళవారం రోజున జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లోని అర్పపల్లి గ్రామం లో వరి ధాన్యం సెంటర్లను పరిశీలించిన తరువాత కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని తప్ప తాలు లేకుండా రైతులు శు భ్రం చేసి తీసుకురావాలని అన్నారు అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు సీరియల్ నెంబర్ పాటించాలి రోజు మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లర్లకు పంపాలి హమాలీ లను ఎండలు ఎక్కువ ఉన్నందున పొద్దున సాయంత్రం పని చేసుకోవాలని అన్నారు ఎండలు ఎక్కువ ఉ న్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లను సెంటర్లో అందుబాటులో ఉ ంచుకోవాలి. త్రాగునీరు ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, సారంగాపూర్ తహసిల్దార్ జమీర్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 22వరంగల్ జిల్లా లోని ఎల్కతుర్తిలో 27వ తేదీన బీఆర్ఎస్ నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఆర్టీఏ మెంబర్,బీఆర్ఎస్ యువజన నాయకులు పంతం కృష్ణ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో అతను మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన రాజకీయ పార్టీ లేదనన్నారు.సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగనిరీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు,మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నాయకులు బహి రంగ సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన ప్యాక్స్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్



ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి కోనాపూర్ పిఎసిఎస్ సెంటర్‌ను ప్రారంభించారు కోనాపూరు గ్రామం సారంగపూర్ మండలంలోని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) కేంద్రాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల శాసనసభ సభ్యులు సంజయ్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సౌకర్యం వల్ల రైతులు తమ వ్యవసాయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకోగలరన్నారు.కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.రైతులందరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని జిల్లా అధికారులు సూచించారు.

# కొనుగోలు తీరుపై కోటగిరిలో రాస్తారోకో చేసిన ఎత్తోండ రైతులు



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22. కోటగిరి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు తీరును నిరసిస్తూ ఎత్తోండ రైతులు అంబేద్కర్ చౌరస్తా వద్ద రస్తారోకో చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎత్తోండ సహకార సంఘంలో రైతులకు గన్ని సంచులు హమాలీల కొరత తీవ్రంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్యలు పరిష్కరించడం లేదని అధికారులపై మండిపడ్డారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఎమ్మార్వో గంగాధర్ తో వాగ్వదానికి దిగారు.ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగటానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలపడంతో రైతులు శాంతించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

పినపాక,, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక)యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. సోమవారం రాత్రి పినపాక మండల పరిధిలోనివిప్పల గుంపు వలస ఆదివాసి యువకులకు వాలీబాల్ కిట్ లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల్లో సమస్యలు ఉంటే పోలీసులకు తెలపాలని


# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలి



**- ఎమ్మెల్యే ధన్ పాల్**
**- మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్:-22ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యపెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ అన్నారు. ఈమేరకుఆయన జిల్లా విద్యాశాఖ అధికారికి పలుసూచనలు చేశారు. నగరంలోని గౌతమ్ నగర్ ఓల్డ్ స్నేహ సొసైటీ పక్కన విద్య సంక్షేమ మౌలిక వసతులఅభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోనిర్మించనున్న మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనిజామాబాదు నార్త్ విద్య శాఖ మండల వనరులకేంద్ర భవన నిర్మాణ పనులను రూ.40.70 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశామన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్ పాల్ ను విద్యా శాఖ అధికారులుసత్కారించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్,ఎంఈవో వెంకట నారాయణ, ఏఈ ఉదయ్ కిరణ్,కాంట్రాక్టర్ యాదగిరిఅధికారులు,ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, మాయావర్సాయి రం, రంజిత్, సంతోష్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-22 బోధన్ పట్టణంలోప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నిజమాబాద్ జిల్లా ఉమ్మడి ఎక్సైజ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.సబ్ కలెక్టర్, ఏసీపీ ఎక్సైజ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, బోధన్ కాంగ్రెస్ నాయకులు తూము శరత్ రెడ్డి,దాము,నాగేశ్వరరావు,హరికాంత్ చారి, పౌల్, అల్లే రమేష్, సంజీవ్ రెడ్డి, గుండెడి శంకర్ ,తలారి నవీన్, జహీర్ పాల్గొన్నారు. తదితరులు

# కమిషనరేట్‌లో పలువురు ఎస్సైల బదిలీ.. కొందరిపై వేటు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-22 నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు. ప్రత్యేకించి ఆరోపణలు ఉన్న పలువురిని విధుల నుంచి తప్పించారు. జక్రాన్‌పల్లి తిరుపతిని వీఆర్‌కు అటాచ్ చేశారు. అలాగే ఆర్మూర్ పీఎస్ ఎస్సై%-%1 మహేశ్‌ను సైతం వీఆర్‌కు పంపించారు. మెండోరా ఎస్సై నారాయణను వీఆర్‌కు అటాచ్ చేశారు.సీసీఎస్‌లో ఉన్న రమేశ్‌ను ఆర్మూర్ పీఎస్ ఎస్సై%-%1గా నియమించారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచందా పీఎస్ ఎస్సై మాలిక్ రెహమాన్‌ను జక్రాన్‌పల్లి ఎస్సైగా బదిలీ చేశారు. రెండో టౌన్‌లో ఉన్న ఎస్సై యాసిర్ అరాఫత్‌ను మెండోరా ఎస్సైగా నియమించారు. జగిత్యాల్ వీఆర్‌లో ఉన్న సయ్యద్ ఇమ్రాన్‌ను రెండో ఎస్సై%-%1గా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగా.. సీపీ సాయి చైతన్య పలువురి పనితీరుపై అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే తాజా బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి**
**- మిల్లుల అలాట్మెంట్ జరగని కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలి**
**- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలి**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి**
**- ధాన్యం కొనుగోలు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





సిరిసిల్ల, ఏప్రిల్ 22,(తెలంగాణ పత్రిక)యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారంలో ఉద్రిక్తత

**- కిరోసిన్ పోసుకుని ఇద్దరు యువకులు ఆత్మ హత్య యత్నం..**
**- యువకులను కాపాడిన స్థానిక పోలీసులు.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక ))కొత్తగూడెం. పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిపాలక మండలి ప్రమాణ స్వీకారం వద్ద ఉద్రిక్తిత చోటుచేసుకుంది... ప్రమాణ స్వీకారాన్ని వద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు., భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల పరిధిలో జగన్నాథపురం లో ఉన్న పెద్దమ్మ తల్లి గుడికి ఇటీవల కొత్త పాలక మండలి నియమించారు.. జిల్లాలో ఇద్దరు మంత్రులు చేరో కమిటీని వేసుకున్నారు.. ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. గతంలో ప్రమాణస్వీకారం జరిగే సమయంలో కూడా యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడే క్రమంలో ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేశారు.. మళ్లీ అదే కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించే ప్రయత్నం చేయటంతో ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.. పోలీసు బందోబస్తు నడుమ ప్రమాణ స్వీకారం జరిపించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.. కాంగ్రెస్ లోనే రెండు వర్గాలు ఉండటంతో ఈ వ్యవహారం రచ్చకెక్కింది..



# బిఆర్ఎస్ రజిత ఉత్సవ సభకు గులాబీ దండు కదిలి రావాలి

**- పిలుపునిచ్చిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సత్తి నాగేశ్వరరావు యాదవ్.**




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. సుజాతనగర్ మండల కేంద్రమైన. వేపల గడ్డ. ప్రాంతంలో టీఆర్ఎస్ తలపెట్టిన రజతో సభకు తరలి రావాలని. బిఆర్ఎస్, జిల్లా నాయకులు సత్తి నాగేశ్వరావు యాదవ్ పిలుపునిచ్చారు, 25 సంవత్సరాల. పండగను జయప్రదం చేయాలి. సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున గులాబీ దండు కదిలి రావాలని. ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బండెనుక బండి కట్టి పదహారు బండ్లు గట్టి ఏ బండ్లు పోదాం కొడుకు నైజాము సర్కరోడా. అంటూ పాట పాడుతూ నిజాం కాలం నాటి కొనసాగిస్తుందని ప్రశ్నిస్తే కేసులు పెట్టేది అడిగితే దారులు చేస్తారని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధింపులు గురి చేస్తున్న ఆర్పించారు కాంగ్రెస్ పాలన కేవలం ఏడాదిలోని ప్రజలు భ్రమలు తొలగించిపోయారని కాంగ్రెస్ ను దూరం చేసుకుని తాము ఏమి కూలిపోయేమో ప్రజలంతా గ్రహించారని అన్నారు, సభను సక్సెస్ చేయాలని.నియోజకవర్గ ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు.

# వేంపల్లిలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ



మల్లాపూర్ ఏప్రిల్ 22 2025 (తెలంగాణ పత్రిక) వేంపల్లి ప్రాథమిక పాఠశాల లో బడిబాట పోస్టర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ పడాల మానస ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిబాబు గారు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మెన్ నూనె వంశీ, మాజీ ఎంపిటిసి లు రాజేందర్ , బిట్ల నరేష్ మాజీ పాఠశాల చైర్మన్ లు వేముల నరేష్ , రొడ్డరాజు ,ఉపాధ్యాయులు , తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22 దండేపల్లి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలోని చింతపల్లి,తానిమడుగు , నెల్కి వెంకటపూర్ గ్రామాల్లో చివరిరోజున జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మరియు హోం మంత్రి అమిత్ షా ఈ మధ్యకాలం లో మాట్లాడుతూ అంబేద్కర్,భారత రాజ్యాంగం ను అవ హేళన చేస్తూ పార్లమెంట్ సాక్షిగా దిగజారుడు మాటలు మాట్లాడి రాజ్యాంగ,మరియు స్వాతంత్ర భారత వానిని అవమాన పరిచడు అని అన్నారు.కేంద్రం లో బీజేపీ మోడీ ప్రభుత్వం గాంధీ ,అంబెడ్కర్ మహనీయుల చరిత్రను కించ పర్చడానికి కుట్ర పన్నుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం లో రాజ్యాంగాన్ని మహనీయుల స్ఫూర్తి నీ కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో లో అహర్నిశలు శాంతి యుత పోరాటం చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ అక్కల శకుంతల ,నాయకులు బొడ్డు కమలాకర్,కంది సతీష్, వనపర్తి మాలిక రవి,గొర్ల మధుకర్,చుంచు చందు,పెంద్రం శ్రీను, మలోవత్ రాజు నాయక్ , మహేందర్, తదితరులు పాటుమండలాల కోఆర్డినేటర్లు , మండల నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.,,

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 22 దండేపల్లి దండేపల్లి మండలంలోని ద్వారక గ్రామానికి చెందిన మానవసేవయే మాధవసేవ కార్యక్రమంలో భాగంగా గత కొన్ని రోజుల క్రితం ద్వారక వాస్తవ్యులు అంబడిపల్లి నరసవ్వ కూతురు స్వరూప గోడ కూలి మీద పడి కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుచుండగా గత పది రోజుల క్రితం ఆలోచించి, ఆర్యవైశ్య సంఘం దండేపల్లి,కస్తూరి వెంకటేష్(ద్వారక) మరియు శివ సాయి సేవా సమితి లక్షెట్టిపేట్ ఆధ్వర్యంలో మిత్ర బృందం గ్రూపులలో మరియు స్టేటస్ లో మెసేజ్ పెట్టగానే అందరూ స్పందించి 55.555 రూపాయలు ఇవ్వడం జరిగింది మరియు 25 కిలోల బియ్యం కూడా ఇవ్వడం జరిగింది వీటిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దండేపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎలుగురి వేణు, యువజన సంఘం కోశాధికారి బోనగిరి కిషన్,కస్తూరి వెంకటేష్,పడిగెల శంకరరావు,పత్తిపాక రమేష్,చెరుకు శ్రీనివాస్,మేకల సత్యనారాయణ, జోగినపల్లి రమేష్,జోగినిపల్లి అశోక్,మల్యాల పోచన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,,

# రైతులు కిషన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ 22 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని రైతులను ఉద్దేశించి ఏవో లావణ్య మాట్లాడుతూ 23.4.2025 తేదీ ఉదయం 8 గంటలకు నిజామాబాద్ లో జరుగుతున్న కిసాన్ మేళ కు వ్యవసాయ శాఖ ద్వారా మల్లాపూర్ నుండి బస్ బయలు దేరుతుంది . కిసాన్ మేళ లో150 కిపైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో వ్యవసాయం మరియు అనుబంధ విభాగాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్‌లు, ఎఫ్ బి ఓలు మరియు ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయి .వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు ప్రగతిశీల/ అవార్డు గ్రహీత రైతులచే కొత్త సాంకేతికత పద్ధతులపై వర్క్‌షాప్ ఉంటుంది. కావున ఆసక్తి ఉన్న రైతులు మన గ్రోమోర్ మల్లాపూర్ వద్ద 2 బస్సులు ఉంటాయి . రైతు సోదరులు ఈ అద్భుత అవకాశము వినియోగించుకోగలరు. అని తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో..

# పక్షపాతం...!

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో అధికంగా ధనవంతులే..?

## - ఇల్లు కావాలంటే డబ్బు చెల్లించాల్సిందే...?

## ధనవంతుల ఎంపికలో కీలక పాత్ర కమిటీ సభ్యులదే..!




**అశ్వరావుపేట ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టు పై బాధితులు విమర్శలు చేసే పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గం లోని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామ కమిటీల సారధ్యంలో కటిక నిరుపేదలు, వితంతువులు, వికలాంగులకు.ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులు పదే పదే చెప్పినప్పటికీ నియోజక వర్గం నుండి గ్రామస్థాయి వర్గం వరకు తమకు నచ్చిన రీతిలో ఎన్నుకోవడం జరగడంతో కటికి నిరుపేదలు ఆగ్రహం వ్యక్తం చేసే సందర్భాలు ఎదురవుతున్నాయి మండలంలో కొందరు నాయకులు తమ కార్యకర్తలకు ముందు గా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పట్టుబడటం నేటికీ కొన్ని పంచాయితీలో లెక్కలు తేలని పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యే సారాజ్యంలో ఇందరమ్మ కమిటీలను నియమించటం వారు కేవలం ధనవంతులను ఎంపిక చేయటం కటికే నిరుపేదలపై చిన్న చూపు చూడటం ఇల్లు మంజూరు చేసేది లేదని తేల్చడం గ్రామానికి నాలుగు లేక ఐదు ఇల్లు మంజూరు చేయటం అటువంటి సందర్భంలో కూడా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు, ధనవంతులను ఎంపిక చేయటం నియోజకవర్గం ఆయా మండలాలలో రచ్చ రోడ్డుకెత్తుతుంది ఒక్కొక్క మండలంలోని ప్రధాన కార్యకర్తలు పైసలు కూడా ఆశిస్తున్నారని వినికిడి ఇటువంటి సందర్భంలో కటిక నిరుపేదలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయక తప్పడం లేదని దీనికి ప్రధాన కారణం మండలాల్లోని ఉన్న గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల వల్ల రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ నవ్వుల పాలవుతుందన్నది నగ్నసత్యమని వినికిడి!

**ధనవంతులను ఎంపికలో కీలక పాత్ర కమిటీ సభ్యులే !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట, ములకలపల్లి, అన్నపరెడ్డిపల్లి, చంద్రుగొండ. వంటి మండలంలో పంచాయతీలు సుమారు 28 పంచాయతీల నుండి 30 పంచాయతీల వరకు మండలంలో కలిగి ఉన్నాయి. ఇటువంటి మండలాలకు ఒక ఏడాదికి సుమారు 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఇటువంటి ఇల్లు మంజూరులో కొన్ని నిబంధనలను సూచనలు సైతం తీసుకుంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గానీ లేక ఎమ్మెల్యే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది ఒక్కొక్క గ్రామంలో ఓటర్ల సంఖ్య,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు పరిగణలో తీసుకొని అటువంటి గ్రామాలకు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుంది.ఇటువంటి సందర్భంలో

ప్రజలు గ్రామాల్లోని ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం తో ఒక్కొక్క గ్రామానికి 30 నుండి 50 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శుల నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు సైతం నియోజకవర్గ ఎమ్మెల్యే కి వివరించడం జరుగుతుందని దానినిబట్టి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని సాక్షాత్తు కాంగ్రెస్ కార్యకర్తలే మీడియా ముఖంగా తెలపడం జరుగుతుంది

**గ్రామాల స్థాయి నుండి మండలం స్థాయి వరకు నాలుగు నుండి 50 ఇల్లు మాత్రమే !**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ఉన్న మండలంలో ఉన్న గ్రామాలలో అత్యంత ఇల్లు మంజూరైన గ్రామం అశ్వరావుపేట మండలంలోని రామన్నగూడెం గ్రామం కేవలం నాలుగు ఇందిరమ్మ ఇల్లు మాత్రమే మంజూరు కావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నిజానికి 200 మంది ఓటు

బ్యాంకు కలిగి ఉండటం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం కొంతమేరకు నిరుపేదలకు ఊరట కలిగించినప్పటికీ కేవలం నాలుగు ఇల్లు మంజూరు చేయటం దురదృష్టకరమే అని ఆయా గ్రామ ప్రజలు ఏ వ్యక్తిన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇటువంటి సందర్భాలు మండలాల్లో అక్కడక్కడ ఉన్న గ్రామాల్లో దర్శనమిస్తున్నప్పటికీ కొందరు నాయకులు మాత్రం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలంటే కాసులు కురిపించాలంటూ ప్రచారాలు సైతం కొనసాగించటం కొసమెరుపు !

**ఇందిరమ్మ ఇల్లు కావాలంటే డబ్బులు చెల్లించాలా !**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పథకం పై ఎలాంటి అక్రమాలు కొనసాగిన ఉపేక్షించేది లేదని అధికార యంత్రాంగం పక్షపాతం లేకుండా పని చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు సైతం గ్రామాలలో ముందుగా వికలాంగులకు వితంతువు లకు అలాగే కటిక నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెప్పినప్పటికీ కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రం ఏజెన్సీ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ధనవంతులను ఎన్నుకోవడం మండలంలో ఓ సంచలనం సృష్టిస్తుంది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండేందుకు అసలైన బాధితులను గుర్తించే విధంగా కార్యకర్తలు, కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోపాటు ఆయా మండలానికి సంబంధించిన తాసిల్దార్లు సైతం ప్రధాన పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్లు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొందరు రాజకీయ నాయకులు మాత్రం భూములు కలిగి ఉన్న వారికి,కాంగ్రెస్ కార్యకర్తలకే మాత్రవే కేటాయించాలంటూ పట్టు పడటమే కాకుండా రాష్ట్రంగా ఒప్పందాన్ని సైతం కుదుర్చుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు గ్రామ కమిటీ నుండి అధికారులు స్థాయి వరకు అన్ని తామే చూసుకునే విధంగా పనిచేసేందుకు లబ్ధిదారుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారాలు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లో అధికంగా ధనవంతులే !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ఉన్న ఐదు మండలాలలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇటువంటి ఇందిరమ్మ ఇల్లు బాధితులు అంతా ధనవంతులే ఐదు ఎకరాల భూమి నుండి 15 ఎకరాల భూమి వరకు ఉన్న వారిని ఇందిరమ్మ ఇల్లు వరించిందని దీనికిగాను ఇందిరమ్మ కమిటీ సభ్యులు సొంత నిర్ణయాలతోనే ఇటువంటి ఘాతకానికి పాల్పడ్డారని ఇటువంటి వారికి ప్రాధాన్యత ఇవ్వడం సభవు కాదని నిక్షపక్షపాతంగా నిర్ణయాలు తీసుకోవాలని నియోజకవర్గాలలో అనేకమంది కటిక నిరుపేదలు ఉండగా వారిని నాయకులు కానీ కమిటీ సభ్యులు గానిచిన్న చూపు చూస్తున్నారని దీనివల్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే కాలంలో కచ్చితంగా ఎదురు దెబ్బ తగిలి అవకాశం ఉందని ఇప్పటికైనా కా ర్యకర్తలు గాని కమిటీ సభ్యులు నిర్ణయాలు తీసుకునే సందర్భంలో అధికారులను సైతం గ్రామాల్లో సందర్శించి వారి ఆధార్,రేషన్ వంటి ధ్రువీకరణ పత్రాలను పూర్తిగా పరిశీలన చేయాలని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.



## నెగెటివ్ వ్యక్తులతో ఎలా వ్యవహరించాలి..?

నెగెటివ్ వ్యక్తులతో వ్యవహరించడం చాలావరకు కష్టమైనది. కానీ మనసు మరియు భావోద్వేగ సంతులనాన్ని కాపాడుకోవడానికి ఇది చాలా ముఖ్యం. నెగెటివ్ వ్యక్తులు తరచుగా మన శక్తిని, మన మూడ్‌ను ప్రభావితం చేస్తారు. కానీ వారిని సరిగ్గా ఎలా నిర్వహించాలో తెలుసుకోవడం మన శాంతిని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.నెగెటివ్ వ్యక్తులతో మొదటిగా సరైన సరిహద్దులను ఏర్పాటు చేయడం ముఖ్యం. మీరు వారిని దూరం చేయలేకపోతే, మీరు కావలసిన స్థలంలో ఉండటానికి సర్దుబాటు చేసుకోవచ్చు. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, వారి నెగెటివిటీని వ్యక్తిగతంగా తీసుకోకూడదు. నెగెటివిటీ అనేది వారు ఎదుర్కొంటున్న అనుభవాల నుండి వచ్చే ఒక రకమైన ప్రతిబింబం. అది మీకు సంబంధించినది కాదు. వారు చెప్పిన మాటలు లేదా చేసే పనులు మీరు ఏ విధంగా స్పందించాలో ప్రభావితం చేయకూడదు. వారు మీపై ఒత్తిడి పెట్టేలా మీరు అనిపించుకోకూడదు. నెగెటివ్ వ్యక్తులతో మాట్లాడే సమయంలో, శాంతంగా ఉండటం మరియు సానుకూలంగా ఉండటం చాలా ముఖ్యం. మీరు నెగెటివిటీకి ప్రతిస్పందించకపోతే, అది వారిని కూడా ఆశ్చర్యపరచి, వారికీ దానిని మర్చిపోవడంలో సహాయపడుతుంది.వారు ఎప్పుడైనా మీకు ఎటువంటి సమస్య గురించి చెప్పినప్పుడు, మీరు "అది నిజంగా కష్టం, కానీ దీనికి ఇది మంచి పరిష్కారం కావచ్చు" అని చెప్పడం వారికీ కొత్త దృష్టిని ఇవ్వవచ్చు.


# మార్కెట్లో పెద్ద ఎత్తున నకిలీ కరెన్సీ..!

## రూ. 500 నోట్లతో జాగ్రత్తగా ఉండండి - వీటిని ఎలా గుర్తించాలంటే...?

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 22: చట్టాలు ఎంత కఠినంగా మారుతున్న,ఎంత టెక్నాలజీ పెరుగుతున్న నేరాలు మాత్రం తగ్గడం లేదు.ఒకవైపు సైబర్ నేరాల ద్వారా ప్రజల ఖాతాలను లూటీ చేస్తున్న కేటుగాళ్లు మరొకవైపు నకిలీ నోట్లతో మోసాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లోకి పెద్ద ఎత్తున నకిలీ రూ. 500 నోట్లు హల్చల్ చేస్తున్నాయి.ఈ మాట చెబుతోంది మరెవరో కాదు సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం. ఇంతకీ ఈ నకిలీ నోట్లను ఎలా

గుర్తించాలో ఇప్పుడు తెలుసుకుందాం. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళ,స్థానికంగా మహిళా గ్రూప్ లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది.ఈ క్రమంలో ఇటీవల గ్రూప్ సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసి బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెళ్లింది.

అందులో నకిలీ రూ.500 నోటును గుర్తించిన బ్యాంకు అధికారులు మందలించి,ఆ నోటును చించి పడేశారు. దీంతో సదరు గ్రూప్ లీడర్ ఆ రూ. 500 నష్టపోవాల్సి వచ్చింది.ఇలాంటి సంఘటనలు ఇటీవల తరచూ వెలుగులోకి వస్తు న్నాయి. దేశంలో నకిలీ రూ.500 నోట్ల సర్క్యులేషన్ పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగానే కేంద్ర హోం శాఖ ప్రజలను అలర్ట్ చేసింది.రూ.500 నోట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. సీబీఐ,సెబీ,ఎన్ఐఏ, ఎఫ్ఐయూ,డీఆర్ఐకి కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. మార్కెట్ లోకి కొత్తగా వస్తున్న నకిలీ నోట్ల ప్రింటింగ్‌ను కేటుగాళ్లు చాలా నాణ్యతతో చేస్తున్నారు. చాలావరకు ఒరిజినల్ నోటు లాగానే ఉంటున్నాయని,వాటిని గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఒరిజినల్ నోటులో ఉండే గుర్తులన్నీ ఉ ండేలా నకిలీ నోట్లను తయారు చేస్తున్నారు. దీంతో సామాన్యులు తేడాను గుర్తించడం అసాధ్యంగా మారుతోంది. నకిలీ నోట్లు మార్కెట్ లోకి రావడం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని ని



పుణులు హెచ్చరిస్తున్నారు. అందులోనూ రూ.500 వంటి పెద్ద నోట్లు మార్కెట్ లోకి పెద్ద ఎత్తున వస్తే అది ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నకిలీ నోటును ఇలా గుర్తించండి**

అయితే అన్నింటినీ పక్కాగా ఉండేలా చూసుకున్న కేటుగాళ్లు ఓ విషయంలో మాత్రం తప్పు చేశారని హోం శాఖ తెలిపింది.నకిలీ నోట్లలో ఓ స్పెల్లింగ్ మిస్టేక్ ఉన్నట్లు గుర్తించారు.రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా అనే పదంలో తప్పు దొర్లిందని తెలిపింది.రిజర్వు అనే పదంలో ఇ బదులు ఏ పడిందని వెల్లడించింది.ఈ తేడాను గుర్తించడం ద్వారా మాత్రమే నకిలీ నోటును గుర్తించవచ్చని చెబుతున్నారు.అందుకే చేతులోకి రూ.500 నోటు వచ్చిన వెంటనే దానిని ఒకసారి క్షుణ్ణంగా గమనించాలని అధికారులు చెబుతున్నారు.

## మూడు రోజుల పాటు


# భానుడి భగభగ..



### బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోండి

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 22 తెలంగాణలో 3రోజులు పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉ ష్ణోగ్రత 45 డిగ్రీలను టచ్ చేస్తుందని పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో 42-44 డిగ్రీలు,హైదరాబాద్ నగరంలో 41-42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావొచ్చని పేర్కొన్నారు.మధ్యాహ్నం పూట అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని,తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని సూచించారు.

# గుండె ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి ?



గుండె ఆరోగ్యం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే మన శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ మరియు పోషకాలు సరఫరా చేయ దానికి గుండె దృష్టి ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర చడంకోసం కొన్ని సహజమైన మార్గాలు ఉన్నాయి. ముందుగా, మ ంచి ఆహారం తీసుకోవడం అవసరం. గుండెకు హానికరమైన ఫ్యాట్లు, శక్తివంతమైన ఉప్పు మరియు చక్కెరలను తగ్గించి, పచ్చి కూరగాయ లు,పండ్లు,మొత్తం ధాన్యాలు, పప్పులు, మరియు చేపలు వంటి ఆ రోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం. ఇవి గుండెను బలపరుస్తాయి మరియు రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మరొక ముఖ్యమైన విషయం, శారీరక కార్యకలాపాల ద్వారా వ్యాయామంచేయడం. రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయడం. ఉదాహరణకు నడక, యోగ,సైక్లింగ్ లేదా స్విమ్మింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. వ్యాయామం రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన బరువు కూడాగుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యం.అధిక బరువు గుండె మీద అదనపు ఒత్తిడి పెడుతుందిరక్తపోటు తగ్గుతుంది. నెగెటివ్ ఆలోచనలు, ఒత్తిడి గుండెపై తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు.కాబట్టి, మానసిక శాంతి కోసం ధ్యానం చేయడం, యోగ లేదా ప్రాణాయామం వంటి ఆలోచనాత్మక అభ్యాసాలు చేసుకోవడం కూడా ఎంతో అవసరం.మీరు రోజువారీ జీవితంలో ఈ చిన్న మార్పులను తీసుకుంటే, మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కోవాలి

## - ప్రాథమిక హక్కులకు తూట్లు పొడుస్తున్నారు.- యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడాలి - రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకం కావాలి- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు... పిల్లి సుధాకర్



పినపాక, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక) అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కొంటూ, భారత రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకమై అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.చర్ల మండల పరిధిలోగల లింగాపురం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గానికి చెందిన జాతీయ మాల మహానాడు నాయకుడు కొంగూరు సత్యనారాయణ ఇంట్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన రాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి హాజరయ్యారు.

అనంతరం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తండ్రిగారైన మాల మహానాడు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎడెల్లి చంద్రం స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చర్ల మండల కేంద్రంలో జరిగిన జాతీయ మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మనువాదం కోసం అంబేద్కర్ వాదాన్ని విచ్ఛిన్నం చేయడానికి మనువాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీనిని జాతీయ మాల మహానాడు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో ప్రాథమిక హక్కులకు తూట్లు పొడిచి అస్థిరతకు బాటలు వేస్తున్నారని,రాజ్యాంగం లోనే మన హక్కుల పేజీని ఒక్కొక్కటిగా చింపేస్తున్నారని ఆరోపించారు. యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ వాదులు రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయ, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ నాయకులు గుడివాడ రాము, దాసరి అశోక్, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కెందెం రాము,భద్రాచలం నియోజకవర్గ సీనియర్ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయరావు, కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల వరప్రసాద్, బూర్గంపాడు నియోజకవర్గ నాయకులు పల్లంటి హరీష్, కూరపాటి దాస్, బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ సాంబశివరావు,బర్ల చింటు,బోళ్ల నాగేశ్వరరావు, బిల్లా రవి, గుడిపిటి సంతోష్, జిల్లా యువజన సంఘం నాయకులు మెల్లం పురుషోత్తం,ఉండేటి సృజన్,మహబూబాద్ జిల్లా నాయకులు వెంకటాద్రి, చిన్న హరి,చర్ల మండల నాయకులు కొంగూరు ప్రదీప్, తడికల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మేడారం మహా జాతరకు శ్వాస్వత పనులు చెయ్యాలి:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహా జాతర వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శ్వాస్వత%శీ%గా నిలిచేలా పనులు పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతరకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం 145 కోట్ల రూపాయలనుకేటాయించనున్నదని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు చేపట్టనున్న పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తి చేయకుండా కనీసం ఆరు నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర తో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని, రెండు పెద్ద పండుగలనుపురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళ తరహాలో జరుగుతున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, గత మహా జాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహా జాతరకు వినియోగిస్తామని తెలిపారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దరమే కాకుండా జంపన్న వాగుపై ఐదు కోట్ల రూపాయలతో పెద్దలు పిల్లలు సేద తీర్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళిక బద్ధంగా శాశ్వత పనులు చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరము కానున్న పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని, మహా జాతర సందర్భంగా రైతులకు అవగాహన నిర్వహించాలని అన్నారు. జాతర సందర్భంగా త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత జాతరలో మేడారంలో జరిగిన ఇబ్బందులను సీసీ కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారం లో ఏర్పాటు చేసి పనులను గుర్తించాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన మేడారం మహా జాతర సందర్భంగా పనిచేసిన అధికారులు ఇప్పటికీజిల్లాలోపనిచేస్తున్నారని, వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహా జాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. పలు శాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారు చేస్తామని, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎఫ్ డి ఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకు సాధించిన ఉజ్వల విద్యార్థినీ



సదాశివపేట, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక)మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో సదాశివపేట ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రబేగం జూనియర్ ఇంటర్ CEC లో 500 మార్కులకు 489 సాధించి స్టేట్ 5th ర్యాంకు మరియు టౌన్ 1st ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించారు. సీనియర్ ఇంటర్ BPCలో నేహా ఫిర్దోస్ 985 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంక MPC లో మొమీనా బేగం 950 మార్కులతో టౌన్ ఫస్టు CEC లో అక్షిత 939 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకును సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో టపాకులు పేల్చి స్వీట్స్ పంచారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో బొకేలతో కళాశాల యాజమాన్యం సన్మానించింది. కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని మూడు గ్రూపుల్లోను కూడా ఉజ్వల విద్యార్థులే టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించడం కళాశాలకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, లెక్చరర్లు నరేష్, సంగమేశ్వర్ రెడ్డి, రాజు, మమత పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

## సింగరేణి సిఎండి బలరాం ప్రేరణతో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అభినందనీయం :ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు




పినపాక, ఏప్రిల్ 22(తెలంగాణ పత్రిక)ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి రైల్వే సైడింగ్ ఆవరణలో సి ఎస్ పి ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించు కుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సందర్భం ఏదైనా ఎండి బలరాం గారి స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్యఅతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్డెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు , డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, డాక్టర్ రమణయ్య సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉ మామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తి గులాబీ సైనికులు కదం తొక్కాలి

# 27 న జరిగే రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్- (మాజీ జిల్లా జడ్పి ఫ్లోర్ లీడర్) పాలకుర్తి జడ్పిటిసి పస్నూరి శ్రీనివాస్ రావు - మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

పాలకుర్తి,(తెలంగాణ పత్రిక): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని, దీనిపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవం సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బహిరంగ సభను గెలుపుగా మార్చాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభ విజయవంతం చేయడమే లక్ష్యంగా గూడూరు, ఈరవెన్ను, తొర్రూర్, బమ్మెర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఎరుగని పాలకుర్తిని అన్ని రంగాల్లో ఎదుగుదల దిశగా నడిపించిన దయాకర్ రావు పేరు నిలిచిపోతుంది. కాని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడంతో పాలకుర్తి అభివృద్ధి శూన్యంగా మారింది అని మండిపడ్డారు.ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభకు పాలకుర్తి మండలంలోని గులాబీ సైనికులు వేలాదిగా తరలిరావాలని, సభ విజయవంతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం నేతల మధ్య ఉండే మనస్పర్ధలు పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని సూచించారు.ఈ చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దార శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ యాకయ్య, యువజన నాయకుడు బానోత్ మహేందర్ నాయక్, కార్యదర్శి దొంతమల్ల గణేష్, అలాగే వి. సోమేశ్వరరావు, కమ్మగాని నాగన్న, పులి ఐలోని, చేరిపెల్లి విజయ్ కుమార్, నక్క నాగయ్య, అండాలు, అనుముల నర్సిరెడ్డి, చిలువేరు పెంటయ్య, ఏనుగుల రామ్ రెడ్డి, మడిపల్లి కౌసల్య సోమయ్య, చిదురాల ధనంజయ్, లొంక మల్లేష్, అత్తిని గోపాల్, రంగినేని సత్యనారాయణ, బొంకూరి యాకయ్య, జంపాల రాజు, బక్క నాగేష్, లాకావత్ సురేష్ నాయక్, లాకావత్ వెంకట్, కోల నారాయణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అధికారులు నిలిపివేయండి



కామారెడ్డి ,ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర పల్లి శివారులో సర్వే నంబర్ 85లో కామారెడ్డి కి చెందిన చిదూర హేమలతకురెండు ఎకరాల 28 గుంటల భూమి ఉంది,అయితే జీవదాన్ నిర్మల సొసైటీ ఎలాంటి అనుమతులు లేకుండా తమ భూమిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని గత 30 రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతుంటే ఎవరు పట్టించుకోవడం లేదని చిదుర హేమలత ఆవేదన వ్యక్తం చేశారు , జీవదాన్ వారు తమ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారన్నారుమున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణ పనులు ఆపాలని రెండుసార్లు నోటీసులు పంపించామని చెప్పడం జరిగిందన్నారు, అయినా నోటీసులు లెక్కచేయకుండా నిర్మాణాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ విషయమై ఇదివరకే మూడుసార్లు దేవునిపల్లి పోలీస్ స్టేషన్ వెళ్లి తమకు సంబంధించిన భూమి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు, ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న మళ్లీ నిర్మాణం చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమనే పోలీస్ స్టేషన్ కు రమ్మంటున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# 4న అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి




కామారెడ్డి, ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంగన్వాడీలకు మే నెల అంతా సెలవులు ఇవ్వాలని కోరుతూ ఈనెల 24న ఎవ్ కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు నరేష్ అన్నారు ఎండలు తీర్వంగ పెరిగినందుకు దాదాపు 42 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగినందున ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీలకు మే నెల అంతా అంగన్వాడీ టీచర్స్. మినీ టీచర్స్. హెల్పర్స్ నాకు మే నెల అంతా సెలవు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 24 నాడు కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు. జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ అన్న. ప్రతి ఒక్క. అంగన్వాడీ టీచర్స్ మినీ టీచర్స్. హెల్పర్స్ అక్కలందరికీ విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లాలో జరిగిన పోషణ పక్కవాడు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు. ఐ సి డి ఎస్. శాఖ మంత్రివర్యులు. సీతక్క గారు. అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతూ. మే నెల ప్రభుత్వ పాఠశాల తో పాటు అంగన్వాడీలకు కూడా మే నెల అంతా సెలవు ఇస్తామని అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ మే నెల అంతా సెలవుదినంగా సర్కులర్ వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా సురేష్ అన్న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మన పక్కనే ఉన్న కర్ణాటక ప్రభుత్వం మే నెల అంతా సెలవుగా ప్రకటిస్తూ సర్కులర్ జారీ చేసిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఫొటో క్లిక్‌మంటేనే పోషకాహారం.. లేకుంటే పడిగాపులే..!



కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 22 : అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్రం తీసుకొస్తున్న కొత్త మార్పులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. కొద్దిమాసాలుగా కొత్తగా అమల్లోకి తెచ్చిన పోషణ్ ట్రాకర్ యాప్‌తో అంగన్వాడీ టీచర్లు, లబ్ధిదారులు కొత్త సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ యాప్‌తో లబ్ధిదారులదీంతో గంటల తరబడి కేంద్రాల ఎదుట పడిగాపులు కాయాల్సి వస్తోంది. అలాగే అంగన్వాడీ సిబ్బంది పదే పదే ఫొటోలు తీస్తూ, అప్‌లోడ్ చేస్తుండటం పట్ల విసుగు చెందుతుండగా, ఈ విధానంపై ముఖాన్ని సెల్‌ఫోన్ ద్వారా ఫొటో తీసి అప్‌లోడ్ చేసిన అనంతరమే వారికి పౌష్టికాహారం పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఈ యాప్ ద్వారా ఫొటోలు అప్‌లోడ్ అవుతుండగా..దీంతో గంటల తరబడి కేంద్రాల ఎదుట పడిగాపులు కాయాల్సి వస్తోంది. అలాగే అంగన్వాడీ సిబ్బంది పదే పదే ఫొటోలు తీస్తూ, అప్‌లోడ్ చేస్తుండటం పట్ల విసుగు చెందుతుండగా, ఈ విధానంపై మిగతా వేళల్లో యాప్ ఫేస్ రీడింగ్ చేయటాన్ని ససేమిరా అంటున్నది. పోషణ్ ట్రాకర్ యాప్‌తో ఫేస్ రీడింగ్ చేయని లబ్ధిదారులకు ఆ రోజు పౌష్టికాహారం పంపిణీ చేయటం లేదు. దీంతో గంటల తరబడి కేంద్రాల ఎదుట పడిగాపులు కాయాల్సి వస్తోంది. అలాగే అంగన్వాడీ సిబ్బంది పదే పదే ఫొటోలు తీస్తూ, అప్‌లోడ్ చేస్తుండటం పట్ల విసుగు చెందుతుండగా, ఈ విధానంపై టీచర్లు, ఆయాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటల్లోపు వచ్చిన వారి ఫొటోలు మాత్రమే అప్‌లోడ్ అవుతుండగా, ఈ లోపు ఇండ్లలో తమ పనులు పూర్తి చేసుకోవటం కష్టసాధ్యమంటూ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలే కాదు.. పట్టణ ప్రాంతాల్లో కూడా టీచర్లు, లబ్ధిదారులు ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు. పౌష్టికాహారం పక్కదారి పట్టడం దేవుడెరుగు.. నెట్‌వర్క్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక గంటల తరబడి కేంద్రాల ఎదుట పడిగాపులు కాయాల్సి వస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎండాకాలం ఆపై వడగాలులు, ఉక్కపోతతో చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తట్టుకోలేకపోతున్నారని అంగన్వాడీ సిబ్బంది పేర్కొంటున్నారు. మెరుగైన సిగ్నలింగ్ వ్యవస్థ కోసం నెట్‌వర్క్ అయినా మార్చాలని లేదా పోషణ్ ట్రాకర్ యాప్స్ నైనా అప్‌డేట్ చేయాలంటూ అంగన్వాడీ సిబ్బంది కోరుతున్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని అభినందించినజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం:-ఈ రోజు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పాల్వంచ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లిక్కి కోటేశ్వరరావు. కుమారుడు లిక్కి విశ్రుత్ 994 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లిక్కి విశ్రుత్ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తి అరెస్ట్ .!

నంగునూరు, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో పాలమాకుల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఇంచార్జి లక్ష్మణ్ పై పెట్రోలు పోసి నిప్పు అంటించేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ తెలిపారు. సోమవారం తిమ్మాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అదే గ్రామానికి చెందిన చల్లారం జగన్మోహన్ రెడ్డి (55) ధాన్యాన్ని విక్రయించాడు. ధాన్యం రకం చిన్నగా ఉన్నందున ధాన్యానికి కొనుగోలు కేంద్రం ఇంచార్జి లక్ష్మణ్ బి గ్రేడ్ కేటాయించారు. దీంతో జగన్మోహన్ రెడ్డి లక్ష్మణ్ తో గొడవ పెట్టుకున్నాడు. పాలమాకుల పిఎసిఎస్ స్టాఫ్ అసిస్టెంట్ అనగోని యాదగిరి మంగళవారం ఉదయం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లను పరిశీలిస్తుండగా జగన్మోహన్ రెడ్డి అతని వద్దకు వెళ్లాడు. తన వడ్లకు బి గ్రేడ్ ఎలా కేటాయిస్తావ్ అంటూ బూతులు తిట్టాడు. తన బండిలోని పెట్రోలు సీసాలోకి తీసుకొని అనగోని యాదగిరిపై చల్లి నిప్పంటించేందుకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న హమాలీలు అడ్డుకున్నారు. అనగోని యాదగిరి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసుకుని జగన్మోహన్ రెడ్డిని రిమాండ్ కు పంపినట్లు ఎస్సై వివరించారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



కోరుట్ల ( తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 22. కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. 208 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఇందులో 34 మంది రైతులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి డాక్టర్ బి నరేష్ సహాయ సంచాలకులు ఆకస్మిక తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ సిహెచ్ సంతోష్ కుమార్ మరియు మండల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం అసలైన లబ్ధిదారుల కోసం సర్వే నిర్వహించారు



కామారెడ్డి, ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిమిత్తమై గ్రామ ఇందిరమ్మ కమిటీ వారు ఎంపిక చేసిన లబ్ధిదారులను గుర్తించడం గాను మండల స్థాయి అధికారులను మళ్లీ వెరిఫికేషన్ చేయుటకు మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పర్యటించారు ఇందులో భాగంగా 12 మంది లబ్ధిదరులకు ఎంపిక చేయడం జరిగింది కానీ ఇందులో 2 ఇల్లు కట్టుకొనుటకు ఇష్టం లేదని తెలిపినారు కావున మండలంలో అన్ని గ్రామపంచాయతీల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంజూరు అయినా లబ్ధిదారులు వెంటనే ఇల్లు కట్టుకున్న వారికి ఇవ్వవలసిందిగా ప్రభుత్వాదేశాలు ఉన్నందున ఇల్లులేని నిరుపేదలకు ఇట్టి పథకం వర్తింపజేయాలని కోరారు

## డీజే ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలి..

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 22 :- ఇచ్చోడ మండలంలో రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి డీజే, మ్యూజిక్ శబ్దాలకు అనుమతులు లేవని ఎస్సై తిరుపతి అన్నారు. ఇచ్చోడ పోలిస్ స్టేషన్లో డీజే ఓనర్స్తో సమావేశం నిర్వహించారు. డీజే ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన డీజేల సీజ్తోపాటు చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 22(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండల పరిధిలో గల మొగుళ్లపల్లి, ఇస్సిపేట, రంగాపురం, కొర్కశాల, మొట్లపల్లి అలాగే చిట్యాల మండల పరిధిలోని నవాబుపేట గ్రామంలో డీఆర్డిఏ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా, సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని సూచించారు. కొనుగోలులో అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించి..రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇటువంటి చర్యల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సమయానుకూలంగా జరుగుతుందన్నారు. ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దన్నారు. అలాగే రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలులకు ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. అదే విధంగా ఎక్కువ రోజుల వరకు ధాన్యాన్ని కేంద్రాల్లోనే పెట్టుకోకుండా నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిల్వ ఉండడం వల్ల అకాల వర్షాలతో ఇబ్బందులు వస్తాయన్నారు. తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కోమురోజు శ్రీనివాస్, మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటె ధర్మన్న, తహసిల్దార్ జాలీ సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి శివారెడ్డి, మల్సాని రాజేశ్వర్ రావు, పడిదల ప్రకాష్ రావు, చర్లపల్లి శ్రీధర్ గౌడ్, నల్లా లింగారెడ్డి, కేతిపల్లి తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కల్లూరు

# జూనియర్ కళాశాల ప్రభంజనం..

### -స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతోనే రాష్ట్రస్థాయి ర్యాంకులు, - కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది,



కల్లూరు, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక)కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ కళాశాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. స్ఫూర్తి ఫౌండేషన్ వారి ముందుచూపు వల్లే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం స్నాక్స్ అందిస్తూ నిరంతరం కళాశాల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ విద్యార్థులకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తూ ఇంటర్ ఫలితాల్లో కల్లూరు జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది అంటే స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రావ్యల్ కృషివల్లే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు, స్ఫూర్తి ఫౌండేషన్ వారు మరో నాలుగు సంవత్సరాలు పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు,మా కళాశాల విజయంలో స్ఫూర్తి ఫౌండేషన్ శ్రవ్యాల్ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రదాత చైర్మన్, అధికార ప్రతినిధి వరక రామారావు కి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, మా కళాశాల బృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 27వ డివిజన్ పోషణ పక్షంలో భాగంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే , దేశీయ ఆటవస్తుల ప్రదర్శన కార్యక్రమము



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 22): ఖమ్మం : 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే మరియు దేశీయ ఆట వస్తువుల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లోని మూడు అంగన్వాడి స్కూల్ కేంద్రాలలో స్కూల్ టీచర్లు మరియు సిబ్బంది పిల్లల్ని మంచి క్రమశిక్షణతో వారికి చక్కటి ఆటపాటలతో చదువులు నేర్పుతున్న వారందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి , డివిజన్లోని పెద్దలు లాయర్ వేణుగోపాల్ , తాటికొండ రంగారావు , రమా , జవాన్ దుర్గాప్రసాద్ , శంకర్ , గర్భిణీ స్త్రీలు , బాలింతలు , అంగన్వాడి స్కూల్ పిల్లలు , ఆయాలు మరియు టీచర్స్ మమత , విజయ లక్ష్మీ , జానీ బేగం పలువురు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాణాపూర్,కన్నాల గౌడ కులస్థులు. రానాపూర్, కన్నాల గౌడ కులస్తుల ఈత చెట్లు కోల్పోయినందుకు నష్టపరిహారం చెల్లింపు.



పాలకుర్తి/గోదావరిఖని:ఏప్రిల్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈ రోజు పాలకుర్తి మండలంలోని కన్నాల మరియు రణాపూర్ గౌడ కులస్థుల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో భాగంగా గౌడ్ కులస్థులు ఆహ్వానం మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య హాజరయ్యారు. గౌడ కులస్థులు ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్లో రాణాపూర్ మరియు కన్నాల గ్రామ గౌడ కులస్థుల ఈత చెట్లు కోల్పోయినందుకు నష్టపరిహారంగా రాణాపూర్ గ్రామానికి 5,10,000/ - రూపాయలు మరియు కన్నాల గ్రామానికి 4,50,000/- రూపాయలు ఇప్పించినందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అదేవిదంగా జిల్లా కలెక్టర్ కొయ్య శ్రీ హర్ష కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్ర శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు సముద్రల కానుకయ్య, మాజీ ఉపసర్పంచ్ బాలాగోని కుమార్ గౌడ్, కంకటి రవి గౌడ్, పురెళ్ల చందు గౌడ్, పరుశురాం గౌడ్,నేరాళ్ల శ్రీనివాస్ గౌడ్, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసిన తాతా, సండ్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య లు మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని, రాజకీయాలకు అతీతంగా కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. 16 ,38 సన్నరకం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించాలి కానీ కొనుగోళ్ల కేంద్రాల్లో 16, 38 సన్నరకం ధాన్యం కొనుగోలు జరగటం లేదని ఈ సమస్యను కూడ కలెక్టర్ దృష్టి కు తీసుకు వెళ్లడం జరిగింది. వీరితోపాటు పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్ రావు, మాజీ పెనుబల్లి మండల ప్రెసిడెంట్ సంఘం ల అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్ ఉన్నారు.

## యుపీఎస్ స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్ లో గల యుపీఎస్ స్కూల్లో మంగళవారం జరిగిన స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకల కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్యెల్యే రాగమయి దయానంద్ పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని ఆ నిధులు ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల కు ఉపయోగకరమైన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను కోరారు. చిన్నారులు మంచిగా చదుకోవాలి అని, రేపటి మీ బంగారు భవిష్యత్ ఈనాటి చదువుతోనే ఆధారపడివుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్ఈఓ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, షరీఫ్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మట్టా దయానంద్



సత్తుపల్లి, ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం లో మంగళవారం జరిగిన ఉడతనేని వరలక్ష్మి కుమారుడు వరుడు చి. సాయికుమార్, వధువు చి. జ్యోష్న రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గోని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ నరేంద్ర, సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత-14వ సారి రక్త దానం చేసిన ఎర్రం ఈశ్వర్




కామారెడ్డి, ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ముంతాజ్ బేగం కు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన ఎర్రం ఈశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి 14 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ వేసవి కాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో నిల్వలు లేకపోవడంతో వివిధ చికిత్సల నిమిత్తమై వచ్చిన వారికి రక్తం దొరకడం లేదని అలాంటి వారికి రక్తాన్ని అందజేయాల్సిన ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. రక్తదానం వలన ఎలాంటి బలహీనతలు ఏర్పడవని, అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. రక్తదాత ఎర్రం ఈశ్వర్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.

## యువకుని అనుమానస్పద మృతి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 22) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి గ్రామానికి చెందిన సుందరగిరి రాకేష్, తండ్రి మల్లేశం, వయసు (24) కులం ఎస్సీ మాదిగ అను అతడు డిగ్రీ వరకు చదువుకొని కరీంనగర్ లో ప్రైవేట్ గా ఉద్యోగం చేస్తున్నాడు తేదీ 17/ 4 /2025 రోజు బోయినిపల్లికి పండగ ఉందని వచ్చినాడని తేదీ 18/ 4 /2025 రోజున ఉదయం 11 30 గంటలకు బయటికి వెళ్లి వస్తానని తన బండి పై వెళ్లాడని అరోజు నుండి ఇంటికి తిరిగి రాలేదని ఫోన్ స్విచాఫ్ వచ్చిందని తన తండ్రి తెలిపినాడు తేదీ 22 /4/ 2025 రోజున మర్లపేట గ్రామ శివారులో ఏదో ఒక మగ వ్యక్తి శవం ఉందని తెలవగా మృతిని తండ్రి మల్లేశం, అక్కడికి వెళ్లి చూడగా తన కొడుకు మృతదేహం అని గుర్తుపట్టి తన కొడుకు గత కొన్ని రోజులుగా ఏదో బాధలో ఉన్నాడని ఎందుకలా ఉన్నావని అడగగా తన యొక్క ప్రైవేట్ ఫోటోలు తన ఫ్రెండ్స్ దగ్గర ఉన్నాయని అవి బయట పెడితే పరువు పోతుందని చెప్పినాడని తన ఫోటోలు తన ఫ్రెండ్స్ బయట పెడతారని అనుమానంతో గాని మరి ఇతర కారణం వలన గాని మృతుడు చంద్రగిరి రాకేష్, చనిపోయి ఉంటాడని తన కొడుకు మరణం పై తనకు అనుమానం ఉన్నదని మృతుని తండ్రి సందరగిరి మల్లేశం, దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు బోయినిపల్లి ఎస్ ఐ తెలిపారు.



# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీస్ లు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 22) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తేది 21/4/2025 రోజున పెట్రోలింగ్ డ్యూటీలో అనంతపల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ %ుం ాా2 ఖూా%6856 నెంబర్ గల ట్రాక్టర్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు ఆపి వారి పేర్లు అడుగగా గా సయ్యద్ అలీ, మరియు ఎండి చిన్న మదర్, గ్రామం వోట్టెంల అని వట్టెంల గ్రామం నుండి అనంతపల్లి గ్రామానికి తమ ట్రాక్టర్లు తో అక్రమంగా ఇసుక తరలిస్తున్నామని అన్నారు వాళ్లను మరియు ఇసుక ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఇద్దరిని రిమాండ్ కు పంపించడం జరిగింది ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని జైలుకు వెళ్ళవలసి వస్తుందని బోయినిపల్లి ఎస్ ఐ తెలిపారు.

# యోగా పై అవగాహనమాంటిస్సోరి స్కూల్ మందమర్రి



మందమర్రి టౌన్ ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నైపుణ్యమైన శిక్షణ ఇస్తున్న యోగా గురువు ముల్కల్ల శంకరన్న మరియు రాష్ట్ర యోగా ఛాంపియన్, ఎమ్మెస్సీ యోగ పట్టభద్రులు కొంపెల్లి రమేష్ తో కలిసి ఈరోజు మందమర్రి లోని మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ ప్రోత్సాహంతో మాంటిస్సోరి స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు యోగా పై అవగాహన మరియు సూర్య నమస్కారాల విశిష్టతపై క్లుప్తంగా వివరించి, ప్రతీ ఒక్కరూ జీవితంలో యోగ, మెడిటేషన్ తో ఎన్నో అద్భుతాలు సృష్టించ వచ్చునని మన మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఉచితంగా నిర్వహించే యోగ శిక్షణను ఈ వేసవి సెలవుల్లో అందరూ సద్వినియోగ పరచుకొని, యోగ శిక్షణ తీసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించడం జరిగింది.

# రాజీవ్ విద్యా దీవెన చెక్కును నాగరాజుకు అందించిన ఎమ్మెల్యే..



సత్తుపల్లి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రాజీవ్ విద్యా దేవన చెక్కును సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. బానోత్ నాగరాజు నాయక్ కు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు,

# ఇక నుండి కల్లూరు గ్రామపంచాయతీ కాదు.. మున్సిపాలిటీ..



కల్లూరు ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) కల్లూరు మున్సిపాలిటీ కావాలని ప్రజలు కోరుకుంటున్న వైరా అశ్వరావుపేట లాంటి వాటిని మున్సిపాలిటీగా చేసిన ఎప్పటినుండో ప్రసిద్ధి చెందిన కల్లూరు పట్టణం పంచాయతీ గానే మిగిలిపోయింది.. కల్లూరు ముద్దుబిడ్డ రెవెన్యూ మంత్రి పొంగలేటి మంత్రి కావడం, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ విజయ్ కుమార్, సహకారం అందించడం తో బిల్లులను అసెంబ్లీ, శాసనమండలిలో ప్రవేశపెట్టడం... గవర్నర్ రాజ పత్రం ఎప్పుడు వస్తుంది కల్లూరు మున్సిపాలిటీ అవుతుందా? మున్సిపాలిటీ లోనే ఎన్నికలు జరుగుతాయా? ఇలాంటి ఎన్నో సందేహాలు ఉన్న ప్రజలకు గవర్నర్ రాజ పత్రం గెజిట్ రిలీజ్ కావడంతో కల్లూరు ప్రజలు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మంత్రి తుమ్మలకు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు, మరియు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు సంబరాలు జరుపుకుంటున్న కల్లూరు ప్రజలు.

# ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంతఇండ్లునిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనులపురోగతిపర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉ చితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన



రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

## ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




కామారెడ్డి ,ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూపేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు




క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలో 23 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని, నేటివరకు 8 గ్రామాల్లో సదస్సులు నిర్వహించామని తెలిపారు. ఇట్టి సమావేశాల్లో పలు సమస్యలపై 810 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్ నాయక్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అటవీ అధికారిణి నికిత, ఆర్డీఓ లు వీణ, మన్నే ప్రభాకర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్టేట్ మార్కులతో కాకతీయ ప్రభంజనం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 22:మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థుల స్టేట్ మార్కులతో తమ సత్తా చాటారని కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్. విజయ లక్ష్మీ తెలిపారు. ఇంటర్ సెంకడ్ ఇయర్ ఫలితాల్లో సఫా అఖీల్ ఎంపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, త్రిషా చౌదరి 991/1000మార్కులతో స్టేట్ ఐదో ర్యాంకు, ఆయేషా ఫాతిమా ఎంపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఏడో ర్యాంకు, ఎం.లోకేష్ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు, టి.శ్రీలేఖ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని తెలిపారు. అంతుల్ హది హెఫ్రీనా బైపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, జునరియ అంబర్ బైపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, సోహా సనలియా బైపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. అన్మోల్ సర్వత్ ఎంఈసీలో 983/1000 స్టేట్ ర్యాంకు, ఎస్.వేధిక సీఈసీలో966/1000 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించారని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో బి.కావ్యశ్రీ ఎంపీసీలో 467/470 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకు, ఎం.హర్షత ఎంపీసీలో 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టి. నిత్యశ్రీ ఎంపీసీలో 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, ఎం.మ్రుదుల 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, బి. లాస్యశ్రీ 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, కె. కీర్తి 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, ఎం.అశ్రిత 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించారని తెలిపారు. హనియా ఉమేమా బైపీసీలో 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, వి.ఇందు 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టుబా ఫాతిమా 434/470మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, రింషా అనం 434/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, వై.శ్రీనిత్య 434/440 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

# భర్త హత్య కేసులో భార్య, మరో ఇద్దరి అరెస్టు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 22: తనకు ఇష్టం లేకుండా.. తన కూతురు పెండ్లి చేసేందుకు యత్నిస్తున్న భర్తను భార్య మరో ఇద్దరితో కలిసి కరెంట్ షాక్ పెట్టి హత్య చేసిన కేసును ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో కేపీహెచ్‌బీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు భార్యతోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. మంగళవారం కేపీహెచ్బీ కాలనీ పోలీస్ స్టేషన్లో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, కేపీహెచ్బీ కాలనీ సీఐ రాజశేఖర్ రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పాత లింగయ్యపల్లి గ్రామానికి చెందిన బోయిని సాయిలు (45), కవిత దంపతులకు ఒక కూతురు, కొడుకు ఉన్నారు. వీరికి పెండ్లయిన కొన్నేండ్లకే భార్యభర్తల మధ్య విభేదాలు రావడంతో గత 14 ఏండ్లుగా వేర్వేరు జీవిస్తున్నారు. కాగా, సాయిలు సొంత ఊర్లోనే పిల్లలతో కలిసి జీవిస్తుండగా, కవిత మాత్రం హైదరాబాద్ లో నివాసముంటున్నది. ఇటీవల సాయిలు తన కూతురి వివాహాన్ని అక్క కొడుకు (మేనల్లుడు)తో చేయాలని నిర్ణయించుకోగా.. దీనికి భార్య కవిత వద్దని వారించింది. దీంతో తన కూతురు పెండ్లి ఇష్టం లేకుండా చేస్తున్నాడని, భర్తను ఎలాగైనా చంపాలని పథకం వేసింది.అందులో భాగంగానే ఈనెల 12వ తేదీన ఊరికి వెళ్లి అతను పనిచేస్తున్న చోట రూ.20వేలు అప్పు చెల్లించింది.



## క్యాన్సర్ బాధితురాలికిరూ.10లక్షల నగదు సాయం అందించిన జగ్గారెడ్డి



సదాశివపేట, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక):సదాశివపేటకు చెందిన ఆమని అనే క్యాన్సర్ బాధిత మహిళ ఇంటికి మంగళవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. చికిత్స కోసం ఇప్పటి వరకు రూ. 7లక్షల అప్పులు చేశానని బాధితురాలు జగ్గారెడ్డితో మొరపెట్టుకున్నారు. భర్త చనిపోయాడని, ఇద్దరు ఆడపిల్లలతో దయనీయ జీవితం గడుపుతున్నానని విలపించారు. ఈ నరకం భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని, పిల్లల కోసం బతుకుతున్నానని ఆమని తెలిపారు. తక్షణమే ఆమెకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి 10 లక్షల రూపాయలు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించాలని తీసుకున్న నిర్ణయం మంచిదని జగ్గారెడ్డి అన్నారు. తనకు సాయం చేసి, వీడియోలు, ఫోటోలు తీయించుకునే అలవాటు లేదన్నారు. కానీ ఈ సమస్య పది మంది దృష్టికి రావాలని మీడియా దృష్టికి తీసుకు వచ్చానన్నారు. పేదలకు ఇలాంటి రోగాలు వస్తే కనీసం చికిత్స చేయించుకోవడానికి పైసలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి నిరుపేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచేందుకు దాతలందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.క్యాన్సర్ బాధితులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు, ట్రీట్ మెంట్ కోసం నిరుపేద క్యాన్సర్ బాధితులు పడుతున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు.

# టీఆర్ఎస్, బీజేపి పార్టీల పగ్గాలు బీసీలకే ఇవ్వాలి

25 ఏళ్లు టీఆర్ఎస్ అధ్యక్షులు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉ ఒడడం రాచరికమా ? లేక ప్రజాస్వామ్యమా?– ఈనెల 27న వరంగల్ లో జరిగే టీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో బీసీనే పార్టీ అధ్యక్షునిగా కేసీఆర్ ప్రకటించాలి –బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,22 (తెలంగాణ పత్రిక): టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 27న వరంగల్ లో లక్షలాది మందితో పార్టీ పుట్టి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ మహాసభను నిర్వహించబోతుందని, 25 సంవత్సరాలు ఆ పార్టీ పూర్తి చేసిన సందర్భంగా ఇప్పటికైనా టీఆర్ఎస్ పార్టీ పగ్గాలు బీసీలకే ఇస్తామని వరంగల్ లో జరిగే బహిరంగ సభలో కేసీఆర్ ప్రకటించాలని బీసీ సంక్షేమ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఏప్రిల్ 27వ తేదీన జరిగే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ మహాసభ మన ఇంటి పండుగ లాంటిదని, కాబట్టి ఇంటి పండుగకు తెలంగాణలోని నలుమూలల నుండి లక్షలాది మంది తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారన్నారు. కేటీఆర్ పిలుపునందుకుని రేపు జరిగే బహిరంగ సభకు బీసీలు ఎందుకు హాజరు కావాలని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. రేపు వరంగల్ మహాసభలో బీసీలకు స్పష్టంగా ఆ వేదిక నుంచి లక్షలాది మంది సాక్షిగా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బీసీలను చేస్తామని కేసీఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు, టీఆర్ఎస్ పార్టీ 2001లో ఆవిర్భవించిందని, ఇప్పటికీ ఏప్రిల్ 27 నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఈ 25 ఏళ్లుగా టీఆర్ఎస్ పుట్టుక నుంచి నేటి వరకు ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్ళు అదేవిధంగా పిడికెడు శాతం, అరశాతం కూడా లేనటువంటి వెలమ సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్లే పార్టీ అధ్యక్ష పదవులు అనుభవించారన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అవకాశం వస్తే రెండు సార్లు వారే అనుభవించారన్నారు. భవిష్యత్తులో ఒకవేళ కేసీఆర్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకుంటే మళ్లీ కేటీఆర్ అధ్యక్షులవుతారే తప్ప ఒక బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అధ్యక్షులుగా అవుతారా..? అని ఆయన ప్రశ్నించారు. బీసీలకు టీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎందుకు ఇవ్వరని, టీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఇవాళ బీసీలకు ఇస్తామని అనౌన్స్ చేస్తే వరంగల్ సభకు బీసీలు లక్షలాదిగా వస్తారని, ఒకవేళ అనౌన్స్ చేయకుండా బీసీలను రమ్మంటే ఎలా వస్తారని ఆయన నిలదీశారు. కనీసం బీసీలకు భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి ఇస్తామని గానీ, బీసీలకు టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇస్తామని గానీ, బీసీలకు కనీసం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తామని గానీ ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇవాళ టీఆర్ఎస్ పార్టీకి 60 లక్షల మంది సభ్యత్వం ఉంటే అందులో 55 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలేననీ..అంటే 90 శాతం సభ్యతాలు బడుగులవేనన్నారు. టీఆర్ఎస్ పార్టీ పునాదులే బీసీల త్యాగాల మీద నిలబడ్డయనీ, టీఆర్ఎస్ పార్టీ బీసీల త్యాగాల పునాదుల మీద నిలబడ్డదనీ, మరి ఎందుకు బీసీలకు టీఆర్ఎస్ పార్టీ సముచితమైన గౌరవం ఇవ్వడం లేదన్నారు. బీసీలకు తగినంత రాజకీయ ప్రాతినిధ్యం ఎందుకు ఇవ్వడం లేదన్నారు, ఇప్పటివరకు టీఆర్ఎస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు 11 సార్లు జరిగితే 11 సార్లు టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా కేసీఆర్ నే ఎన్నుకున్నారని, 11 సార్లలో కనీసం ఒక్కసారైనా ఒక బీసీకి గానీ, ఒక ఎస్సీకి గానీ, ఒక ఎస్టీకి గానీ, ఒక మైనార్టీకి గానీ పార్టీ అధ్యక్ష పగ్గాలు ఎందుకు ఇవ్వలేదన్నారు. ఇదేమైనా రాచరికమా..? లేక ప్రజాస్వామ్యమా..? అని నిలదీశారు. లేకపోతే రాజుల కాలంలో, చక్రవర్తుల కాలంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదా..ప్రజాస్వామ్యంలో ఉన్నదా ఒకసారి తేల్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. సామాజిక న్యాయం పాటించకుండా మళ్లీ మేము అధికారంలోకి వస్తమనడం వారి అవివేకమన్నరు. కేటీఆర్ ఇటీవల మాట్లాడుతూ తెలంగాణకు కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేసుకోలేకపోవడం తెలంగాణ ప్రజల దురదృష్టమనడం చాలా దారుణమన్నారు. అసలు అరశాతం లేనివారు ఉండడమే బీసీలకు పెద్ద దురదృష్టమన్నారు. ఓపెన్ గా ఛాలెంజ్ చేస్తున్న.. బీసీలు లేకపోతే టీఆర్ఎస్ పార్టీ లేదనీ, మీరు టీఆర్ఎస్ పార్టీని 2001లో పెట్టిన రోజు హైదరాబాదులో మీ పార్టీ ఆఫీసుకు కనీసం కార్యాలయం లేకపోతే బీసీ బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ ఏడు కోట్ల విలువైనటువంటి తన సొంత ఇంటిని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చాడని, అదేవిధంగా కేసీఆర్ కు చంద్రబాబు నాయుడు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజకీయ నిరుద్యోగిగా మదన పడుతుంటే తెలంగాణ సిద్ధాంతాన్ని, భావజాలాన్ని అందించినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ బీసీ అని, అదే విధంగా



తెలంగాణలో తెలంగాణ వాదానికి అండగా నిలిచి కేసీఆర్ కు గుండె ధైర్యం ఇచ్చినటువంటి టైగర్ ఆలే నరేంద్ర ఒక బీసీ బిడ్డనేనీ, తెలంగాణ కోసం మొట్టమొదటి అమరవీరులు మా బీసీ బిడ్డలు కాసోజు శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్యలని, సకలజనుల సమ్మె నడిపినటువంటి మా బీసీ బిడ్డలు విద్యార్థి జేఏసీ పెట్టి ఉద్యమాన్ని ఆరోజు ఉవ్వెత్తున నడిపించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, బిడ్డలు త్యాగాలు చేస్తే ఇయాల చీమలు పెట్టిన పుట్టలు పాములకు నిలయమైనట్టు..బీసీలు త్యాగం చేస్తే కుటుంబ పాలనైపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఎనిమిది సార్లు బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇస్తే..టీఆర్ఎస్, బీజేపి కూడా ఒక బీసీకి అధ్యక్ష బాధ్యతలు ఎందుకు ఇవ్వరని ఆయన నిలదీశారు. బీజేపీ పార్టీ బీసీ ముఖ్యమంత్రి నినాదం ఎక్కడ పోయిందన్నారు. ఎక్కడ ఆ నినాదం అని ఎద్దేవా చేశారు. బీజేపి అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బీజేపి పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చినటువంటి మహేశ్వర్ రెడ్డికి బీజేఎల్పీ నేతగా ఎందుకు అవకాశం ఇచ్చారని, బీసీ అయిన రాజాసింగ్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న ఐదు శాతం లేని వాళ్ళను ఎట్లా బీజేఎల్పి నేతగా నియమించారని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు, బీజేపి అధ్యక్ష బాధ్యతలు కూడా బీసీకే ఇవ్వాలని లేని పక్షంలో బీజేపి రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బీజేపి, టీఆర్ఎస్ పార్టీల పగ్గాలు బీసీలకు ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీసీల పట్ల ఉన్న వారి వ్యతిరేక వైఖరిని ఎండగడతామని వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

## ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో

# నేతాజీ కళాశాల ప్రభంజనం






జగిత్యాల టౌన్, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక): పట్టణంలో 2025 ఇంటర్ ఫలితాలలో నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఫస్ట్ ఇయర్ భోగ మానస బైపిసి ఎం పి హెచ్ డబ్ల్యు 489/500, జిల్లా ఫస్ట్ రాంక్ ర్యాంకు సాధించగా పొల్లం మల్లేశ్వరి ఎంపీసీ ప్లస్ ఈటి 464 / 500, సికిని కాంతం ఉమామహేశ్వరి బైపీసీ ఎం ఎల్ టి 461/500, అర్కల మధు ఎంపీసీ సీఎస్ 428/ 500, దుర్గం క్రాంతి కుమార్ ఐ%డ% ఎం ఎం 4%ా%2/ 500, సాధించారు సెకండియర్ తిప్పిరి సరిత బైపీసీ–ఎంపీహెచ్డబ్ల్యు 924/ 1000,బాందేల అఖిల్ ఎంపీ సి– సి ఎస్ 914/ 1000, నాగవత్ శ్రీకాంత్ ఎంపీసీ– ఈటి 864/ 1000, మోతుక నివాస్ ఐ %డ% ఎం 819/ 1000, మొహమ్మద్ అష్రఫ్ అలీ బైపిసి– ఎం ఎల్ టి 765 /1000 విద్యార్థినీ విద్యార్థులు సాధించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్ ప్రిన్సిపల్ బి గంగాధర్ మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందనలు తెలిపారు.

# ఎండ వేడిమిపై జాగ్రత్తగా ఉండాలి

## వాతావరణ మార్పులు- ప్రభావం, వడదెబ్బపై పోస్టర్ల ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:–22 వాతావరణ మార్పుల కారణంగా మండి పోతున్న ఎండల నుండి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులమీదుగా వాతావరణ మార్పులు దాని ప్రభావం, వడదెబ్బ నుండి రక్షించుకుందాం అనే పోస్టర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ వాతావరణ మార్పులు దాని ప్రభావం వల్ల తీవ్రమైన వేడి తో కూడిన ఎండలు ఉన్నందువల్ల జిల్లా ప్రజలంతా సరియైన జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ముఖ్యంగా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండడం, సరిపడా ద్రవాలు తీసుకోవడం, కాటన్ వస్త్రాలను ధరించడం ,తొందరగా వడదెబ్బకు గురయ్యే వారు ఇతరుల కన్నా ఎక్కువ జాగ్రత్తగా ఉండడం. వివిధ శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణ పైవారి ప్రణాళిక కనుగుణంగా చేయవలసినవి చేయకూడనివి పాటించేలా చూడాలన్నారు.



అదేవిధంగా యజమానులు వారి వద్ద పనిచేసే కార్మికుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందరూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధాలు సరిపడా ఉంచుకొని , వడదెబ్బకు గురైన వారికి తక్షణమే చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ , పి ఓ ఎన్ సి డి డాక్టర్ సామ్రాట్ యాదవ్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి విజ్ఞప్తులను

# వినతులను స్వీకరించిన కొండా మురళి..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,22 (తెలంగాణ పత్రిక): మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ హన్మకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు రాంనగర్లోని తమ నివాసానికి చేరుకుని వారి సమస్యలను విన్నవించారు. వారి సాధకబాధకాలను సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మాట్లాడారు. ఏ సమస్యలున్నా ఎలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కు వచ్చి తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ భరోసానిచ్చారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల

# లబ్ధిదారుల ఎంపిక :మంత్రిపొంగులేటి

సిరిసిల్ల, ఏప్రిల్ 22,(తెలంగాణ పత్రిక):పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చందుర్తి మండలం నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి




నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు

## భూగర్భ జలాల్ సంరక్షణపై ప్రణాళికలు

# సిద్ధం చేయాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఏప్రిల్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూగర్భ జలాల సంరక్షణకు అవసరమైన కట్టడాలు నిర్మించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. డిస్ట్రిక్ లెవెల్ వాచ్ డాగ్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లాలో మూడు మున్సిపాలిటీ లలో కురువనున్న వర్షపు నీటి సంరక్షణ పైన చర్యలు, వాటి పై సర్వే నిర్వహించి సమాచారం తెలపవలిసిందిగా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ వేసవి కాలం లో భూగర్భ జలాలు సంరక్షణ కట్టడాల కు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయవలసిందిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. వాగులను గుర్తించి వాటిపైన అడ్డుగా రాతి కట్టడాలను నిర్మించాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో భూగర్భ జలాలు చాలా వేగంగా పడిపోతున్నాయి, రాబోయే ఎండాకాలం లో భూగర్భ జలాల సంరక్షణ కోసం ఫాంపాండ్స్, బోరేవెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, ఇంకుడు గుంతలు, సోక్ పిట్స్ ఎక్కువ నిర్మించాలని , వచ్చే వర్ష కాలం లో ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టి భూమిలోకి ఇంకే లాగా యాక్షన్ ప్లాన్ చేయాలని సంబంధిత శాఖల అధికారులకు



ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు చందర్ నాయక్ ,జిల్లా భూగర్భ జల అధికారి సతీష్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ లు రాజేందర్, శ్రీహరి, మహేష్ లు, ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.